VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd. No. H/VJ 47

విశాలాంధ్ర

704849

సంపుటి 26 సంచిక 217 | విజయవాడ 2—12—76 గురువారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9–20	9–80
మూడు నెలలు	27–60	29–40
ఆరు నెలలు	55–20	58–80
సంవత్సరం	110–40	117–60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

తప్పక చదవండి!
చరిత్ర నిర్మాతలైన ప్రజల జీవన స్రవంతికి కవనరూపంతో కళారూపమిచ్చి రచంతొక్కి పదంపాడిన
దాశరథి రంగాచార్య సంచలనాత్మక నవల
"జనపదం"
మొదటి భాగం: రు. 12/- రెండో భాగం: రు. 10/-
ప్రతులకు: సమయ గ్రంథ కర్తృ హౌస్
సుల్తాన్ బజార్ : : హైదరాబాద్-1
మనియార్డరుద్వారా రు. 22/- పంపినవారికి పోస్టేజి ఉచితం.

కట్టుబానిస వ్యవస్థ వికృత స్వరూపం

తలకు 20 పైసల జీవనంతో హరిజనుల దుస్థితి
రు. 270కి రు. 2880 లాభంపొందే యజమాని

(ఏ. పి. ఎ.)

న్యూఢిల్లీ, డిసెంబరు 1

వ్యవసాయక వ్యవస్థస్వరూపం, భూయాజమాన్యపద్ధతి తీవ్రమైనదోపిడీపద్ధతులు భూస్వాముల అగ్రకులాధిక్యత, సెద్యాలు కులాలు, తెలి బలహీనమైన పరిస్థితి - కట్టు బానిస విధానానికి దారి తీస్తున్న ప్రధాన కారణాలని గత వారంలో ఢిల్లీలో కట్టుబానిస వ్యవస్థ నిర్మూలన చట్టం అమలుపై నాలుగురోజుల పాటు జరిగిన వర్క్‌షాపు స్థూలంగా అభిప్రాయ పడింది.

"పేదరికం, అతి తక్కువ వేతనాలు, అధిక రుణ భారం, గ్రామీణులకు ఆస్తి పాస్తుల లేమి. ఈ దురాచారానికి ఇతర కారణాలని" అధికారికంగా పేర్కొన్నారు. దానిసత్వం నుండి విముక్తి తదుపరి, ఆ వ్యవస్థాజీవులకు కేవలం తలదాచుకునేందుకు చోటు, తినబానా భూమి, మాత్రమే లభిస్తోందని, దానిసత్వంలో వుండగా వారు సాగుచేస్తున్న భూమిపై యాజమాన్య హక్కు కలిగించేందుకు చట్టంలో అవకాశం కల్పించ బడలేదని గమనించబడింది

ఎనిమిదిరాష్ట్రాలనుండి - ఆంధ్రప్రదేశ్, బీహార్, కర్నాటక, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్ - 25 మంది అధికారులు, ప్రధానంగా జిల్లా కలెక్టర్‌లు పాల్గొన్న ఈ వర్క్‌షాపులో కట్టుబానిసత్వం లోని సాంఘిక, ఆర్థిక అంశాలను వివరంగా పరిశీలించారు.

ఇక్కడ సమర్పించబడిన కొన్ని పత్రాలు, కట్టు బానిసలు ఇప్పటికీ ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితి వెలుగులోకి తెచ్చాయి.

వెట్టి చాకిరీ

ఆంధ్రప్రదేశ్‌లోని ఒక గ్రామంలో సర్వే బృందం అధికారులకు, వెట్టిచాకిరీ చేస్తున్న హరిజనులకు జరిగిన సమావేశాన్ని ఈ సమావేశంలో ప్రస్తావించారు.

"చీకటిలో అడుగులో అడుగు వేసుకుంటూ వారు వచ్చారు. ఇద్దరు, ముగ్గురుగా కలసి వచ్చారు. వారి గొంతులు గుసగుస లాడాయి. వారి కళ్ళలో భయం తొణికిస లాడుకొంది. ఎట్టకేలకు 30-40 మంది హరిజనులు మా చుట్టూ చేరారు. అందుకు కారణం లేకపోలేదు. ఇంతకు ముందు యిలాంటిదే ఒక సమావేశం జరిగితే, ఆ గ్రామ సర్పంచ్ భార్య "తీవ్ర పరిణామా లుంటాయని" వారిని హెచ్చరించిందట :

వారు ఆ సర్వే బృందానికి ఇలా చెప్పారు: రోజుకు 8.9 గంటలు పని చేస్తే ఒక రూపాయికి సరిపడా వేతనం ఇస్తారు." స్థానిక ఆచారం ప్రకారం, పని రోజుల్లో ఒక భోజనం-సంగటి పెడతారు. వారు పనిచేసేది పని పొలాల్లో నైనా పని భోజన మన్నది వారికి గగన కుసుమం.

ఈ వ్యవసాయ కార్మికులకు ఒక్కోసారి పరుసగా 24 రోజుల చొప్పున సంవత్సరంలో 3 దఫాలు పని అప్పిస్తుంది. అంటే ఒక్కొక్కరికి సుమారు రు. 120 అవిస్తుంది. వారికి వస్త్ర రూపంలో ఇతర్రా ఇంకేమీ ఇవ్వరని చెప్పారు. దీంతోనే ఎలా బ్రతుకుతారయ్యా అని సర్వేబృందం నొక్కి నొక్కి ప్రశ్నిస్తే, సమీపంలోని అడవిలో వంట చెరకు ఏరుకొని మార్కెట్‌లో అమ్ముతామని ఎట్టకేలకు జంకుతూ చెప్పారు.

వారికాభయం వుండటం సహజమే. మరి అది రిజర్వు ఫారెస్టు. ఎప్పుడైనా ఎట్టు పడితే, ప్రానిక్యూషన్ తప్పించుకోవాలంటే పారెస్టు గార్డుకు

[మిగతా 6వ పేజీలో]

ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ ఎయిర్‌బస్ ప్రవేశపెట్టిన సందర్భంగా డిసెంబరు 1 న తంతి, తపాలా శాఖ విడుదల చేసిన రంగుల తపాలా బిళ్ల నమూనా.

మొదటి పంటకు నష్టం దృష్ట్యా 13 లక్షల ఎకరాల దాళ్వా పంటకు నీరు విడుదల

కృష్ణా డెల్టాలో రెండవ పంటకు 3 లక్షల 60 వేల ఎకరాలకు నీరు : ప్రభుత్వ నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 1

తుపానువల్ల మొదటి పంటకు వచ్చిన తీవ్రనష్టంనుండి తట్టుకునేందుకు వరి రెండవ పంటకు వివిధ ప్రాజెక్టులక్రింద 13 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

వర్షాలవల్ల నాగార్జున సాగర్ రిజర్వాయరులో నీటి పరిస్థితి మెరుగయిందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ చెప్పారు. ఈ పరిస్థితుల దృష్ట్యా రెండవ పంటకు కృష్ణా డెల్టాలో 3 లక్షల 60 వేల ఎకరాలకు నీరు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో సగం కృష్ణాజిల్లాకు, సగం గుంటూరుజిల్లాకు యిస్తారు. ఇదికాక సాగర్ ఎడమకాల్వా క్రింద నీటిపారుదల మెట్టలో 1 లక్ష 50 వేల ఎకరాల్లో వరి వేయడానికి నీరుయివ్వాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

సాగరి కుడికాల్వా క్రింద 50 వేల ఎకరాల పల్లం, మరో 50 వేల ఎకరాల నీటి పదుపాయంగల మెట్టలో వరి వేయడానికి నీరిస్తున్నారు.

గోదావరి డెల్టాకు సంబంధించి "కాకర్ అనకట్ట", నిర్మాణం పని సత్వరం సాగుతుంది. అందువల్ల పశ్చిమ డెల్టా సెంట్రల్ డెల్టాలో రొటేషన్ పద్ధతిలో 3 లక్షల 80 వేల ఎకరాలకు కాక అదనంగా మరో 1 లక్ష 50 వేల ఎకరాలకు రెండవ పంటకు నీరివ్వడానికి వీలుంటుందని భావిస్తున్నారు.

తుంగభద్ర రిజర్వాయర్‌లో నీరు తగినంత చేరింది. ఆ దృష్ట్యా తుంగభద్ర లోలెవెల్ కాల్వా క్రింద 40 వేల ఎకరాలకు నీటి పదుపాయం గల మెట్టకు నీరు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రధాన డెల్టాల క్రింద మాత్రమేగాక మధ్యతరహా, చిన్న తరహా నీటిప్రాజెక్టుల క్రింద కూడా వీలయినంత మేరకు నీటిని అందించి వరి రెండవపంటను ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

చిన్న, పెద్ద నీటి ప్రాజెక్టు లన్నింటికీ వర్షాల వలన నీరు వచ్చింది. నీటి క్రింద 54 వేల ఎకరాల పల్లం, 1 లక్ష 16 వేల ఎకరాల నీటి పదుపాయంగల మెట్టలో పంట నీలువడుతుందని ప్రభుత్వం భావిస్తున్నది. దీనిద్వారా మొత్తం 1 లక్ష 70 వేల ఎకరాలలో రెండవ పంట వేయవచ్చునని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వివిధ జిల్లాలలో ఒక్కొక్క ప్రాజెక్టు క్రింద ఎంత మేరకు పంట వేయవచ్చు నన్నది జిల్లా కలెక్టర్ ప్రకటిస్తారని ఆయన చెప్పారు.

అలాగే చిన్నతరహా ప్రాజెక్టుల క్రింద లభించే సత్యపు నీటి వివరాలను గురించి వెంటనే "తలాలింది" సేకరించాల్సిందిగా కలెక్టర్‌లకు ఆదేశించామని ముఖ్యమంత్రి తెలిపారు.

రెండవ పంటలో వీలైనంత హెచ్చు విస్తీర్ణంలో పంట వేయడానికి వీలుగా విత్తనాలు, ఎరువులు, యితర వస్తువులనువెంటనే రైతులకు అందజేయవలసిందిగా వ్యవసాయాధికారులను ఆదేశించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రధానమైన ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద రైతులు నీటిని సరఫరా చేసేందుకు విస్తరణాధికారుల బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

అదే సమయంలో నీటితోపాటు తగినంత పరపతి సౌకర్యాలను కూడా కలిగిస్తున్నారు. ఇలా మొత్తంపై 30 కోట్ల రూపాయలకు తగ్గకుండా సహకార బ్యాంకుల ద్వారా పరపతి కలిగిస్తామన్నారు.

రిజర్వు బ్యాంక్ కల్పించిన పరపతి హెచ్చింపు సౌకర్యాన్ని అందులో వినియోగిస్తామన్నారు.

వాణిజ్యపంటల సెస్సు రద్దు

కమ్యూనిస్టు శాసన సభ్యులకు ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, డిసెంబర్ 1

ఇటీవల తుపాన్ వల్ల వాణిజ్య పంటలు నష్టపోయినచోట్ల వాణిజ్య పంటల సెస్సును రద్దుచేస్తామని కమ్యూనిస్టు శాసనసభ్యులకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు హామీ యిచ్చారు.

నిన్న శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య

విశాలాంధ్ర

1976 డిసెంబరు 2 గురువారం

రాయలసీమలో తీవ్రదుర్భిక్ష పరిస్థితులు నివారణకు చర్యలు

ముఖ్యమంత్రికి రైతుసంఘ ప్రతినిధివర్గం విజ్ఞాపన

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, డిసెంబరు 1

రాయలసీమలో ఏర్పడిన తీవ్రదుర్భిక్షపు పరిస్థితుల నివారణకై చేపట్టాల్సిన సహాయక చర్యలను వివరించడానికి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రతినిధివర్గ మొకటి నిన్నయిక్కడ ముఖ్యమంత్రిని కలుసుకుంది.

ప్రత్యేకంగా అనంతపూర్ జిల్లా, కడప జిల్లాలోని పశ్చిమ తాలూకాలు, కర్నూలు జిల్లా కోయిలకుంట్ల, బనగానపల్లి తాలూకాలలో ఏర్పడిన తీవ్ర పరిస్థితులను ముఖ్యమంత్రికి వివరించారు.

ప్రతినిధి వర్గంలో కడప, కర్నూల్, అనంతపూర్ జిల్లాల రైతుసంఘం అధ్యక్షులు (శ్రీ జె వెంకట్రామిరెడ్డి, వై. స్వామిరెడ్డి, ఐ. సదాశివన్, రోపాటు ప్రదేశ్ రైతుసంఘ నాయకులు (శ్రీ పై. వి. కృష్ణారావు (యం. ఎల్. సి.) పై. ఈశ్వరరెడ్డి (యం. పి.) శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ పూల సుబ్బయ్యలున్నారు.

ప్రతినిధివర్గం పరిస్థితులను వివరిస్తూ ఒక మెమొరాండం కూడా ముఖ్యమంత్రికి అందజేసింది.

వ్యవసాయ కార్మికులకు పేద ప్రజల తీవనశ్యకతకు కలవు పనులు కల్పించడానికి పులివెందుల, మైదుకూరు ప్రాజెక్టుల డిస్ట్రిబ్యూషన్ కాలువల పనులను ప్రారంభిస్తామని ముఖ్య మంత్రి తెలియజేశారు.

విద్యార్థుల చదువు కొనసాగింపుకు, అవసరమైన సహాయక చర్యలను, వృద్ధాప్య పింఛనులను ఉదారంగా మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

కృష్ణ నీటిని రాయలసీమకు మళ్ళింపు పనులు వచ్చే మూడు మాసాలలో పూర్తి అవుతాయని శ్రీ వెంగళరావు ప్రతినిధివర్గానికి చెప్పి డించాడు.

రాయలసీమ కరువు పరిస్థితి గూర్చి కేంద్రానికి వివరంగా తెలియజేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ రాజేశ్వరరావు

(1 వ పేజీ తరువాయి)

కృషి అర్థం చేసుకోవచ్చు. కానీ అత్యవసర పరిస్థితి 20 అంశాల కార్యక్రమాలను బలపరుస్తూ ప్రకటిత విధానాల అమలుకు అత్యంతతోడ్పడ్డ పార్టీలూ సంస్థలపైకూడా చేసిన కేవలం మాత్రం అర్థం కాదన్నారు.

జాతీయ అంతర్జాతీయ రంగాల్లో అతి ముఖ్యమైన పరిణామాలు పూర్వరంగంలో ఏ. ఐ. సీ. సీ గౌహతి సమావేశం జరిగింది. ఏ ఐ సి.సి. ఆమోదించిన తీర్మానాల్లో ప్రజలకు లోబ్బాటు పొందగలిగేవి చాలా ఉన్నాయి. కానీ ఆర్థికవ్యవస్థపై తీర్మానం దేశ సమస్యలకు తగిన పరిష్కారం యివ్వడంలో విఫలమయిందని స్పష్టం చేశారు.

అత్యవసర పరిస్థితి సాధించిన ముఖ్యమైన విజయాలలో ధరల సుస్థిరత ఒకటి. కానీ ఈ అరు నెలల్లో ధరలు 12 శాతం పెరగడంతో ఈ విజయం కూడా అంతర్థానమయింది. మళ్ళీ ఉత్పత్తి పెంచే పేరిట గుత్తపెట్టుబడిదార్లకు మినహాయింపు లిచ్చే ప్రభుత్వ నిర్ణయమొచ్చింది. అటు కార్మికులు రైతులు, సమాజంలో ఇతరవర్గాలపై భారం పడింది. ప్రభుత్వం అనుసరించే ఈ విధానము చూసిన గుత్త పెట్టుబడిదార్లు బ్లాక్, మార్కెటీర్లకు నిబ్బం వచ్చింది. ప్రకాశినియ పరుపరంధరిలు వారు పెంచేస్తున్నారు. అందునా వంటలు క్రమాన్వితంగా వచ్చిన తరుణంలో యిది జరుగుతోంది అని అన్నారు.

దగాపడ్డ రైతులు

గుత్తపెట్టుబడిదార్లు దోపిడి వ్యాపారులూ మార్కెట్ లావాదేవీల్లో రైతాంగాన్ని దగా చేశారు. ఆహార ధాన్యాలు, వేరుశనగ, పత్తి, జనుము, ఇతర నరుకుల ధరలను వంట సమయంలో బాగా తగ్గించేశారు. తర్వాత విక్రయదారులను లూటీచేయడానికి ధరలు పెంచేశారు. ఈ ఏడాది ఉత్పత్తులధర మద్దతు ధర కంటే బాగా తగ్గిపోయింది.

అవేధరంగా బోనస్ విషయంలో కార్మికులను మోసగించారు. దీన్ని ఎ. ఐ. టి.సి.లో ఐ.ఎన్.టి.యు. సి. నాయకురాలు భగవతిగారు నిలదీశారు. బోనస్‌ను ఉత్పత్తికి, ఉత్పాదకతకూ సంబంధించాలనీ, లాభాలు వచ్చే ఫ్యాక్టరీలు కనీస బోనస్ యిచ్చేవిధంగా చట్టాన్ని ఒత్తిడి చేయాలనీ వారు ప్రతిపాదించారు. అక్రమ లాకౌట్లు, లే ఆఫ్‌లు, రిట్రెంచ్‌మెంట్ ద్వారా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే యజమానుల చర్యలు నివారించడానికి వాటి కొన్ని ప్రతిపాదనలు చేశారని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

మనదేశ స్వావలంబనకూ, స్వాతంత్ర్యానికీ నూరో పెద్ద ముప్పు బహుళజాతి కంపెనీలనుండి వస్తోంది. ఈ కంపెనీలు గుత్త పెట్టుబడిదార్లతో సహకార ఒప్పందాలు చేసుకుంటున్నాయి

జాతీయకరణ

మన రక్షణనూ, ఆర్థిక వ్యవస్థనూ ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను ఎ ఐ సి.సి. గుర్తించకపోవడం దురదృష్టకరం. కనీసం ఇప్పుడైనా ఈ సమస్యలపట్ల కాంగ్రెస్ నాయకత్వం, ప్రభుత్వం శ్రద్ధ చూపగలవని ఆశిస్తున్నాం. కార్మికులు, రైతాంగం, వినియోగదార్ల ప్రయోజనాల రక్షణకు వత్తిడి, జనుము, పత్తి పరిశ్రమలు, ఆహార ధాన్యాల టోకు వ్యాపారం జాతీయం చేయడమే ఏకైక మార్గమని ద్వితరం నమ్ముతున్నాం అని శ్రీ రాజేశ్వరరావు స్పష్టం చేశారు.

మార్క్సిస్టుపార్టీతో సంబంధాలు

సమీప భవిష్యత్తులో రెండు పార్టీల మధ్య సంయుక్త కార్యాచరణకు అవకాశం లేకపోయినప్పటికీ, మార్క్సిస్టుపార్టీతోఅన్ని స్థాయిలోనూ తమ పార్టీ సంబంధాలను పట్టుకొని వున్నదని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సంత్రి రాజేశ్వరరావు తెలియ జేశారు.

రెండు పార్టీలు ఒకే అభిప్రాయాన్ని కలిగివున్న బోనస్, ధరల పెరుగుదల వంటి సమస్యలపై స్థానిక స్థాయిలో రెండు పార్టీలు సంయుక్త కార్యాచరణను నిర్విహించవచ్చునని ఆయన అన్నారు.

రెండు పార్టీల రాజకీయ వైఖరులలో మార్పు లేకుండా సంయుక్త కార్యాచరణ సాధ్యపడుతుందన్న మార్క్సిస్టుపార్టీ అభిప్రాయాన్ని తిరస్కరిస్తూ, అది అవాస్తవికమైనదని అన్నాడు.

ఇయం యస్ నంబూద్రిపాద్ తదితరులతో నేను, జ్యోతిబాసుతో మాట్లాడి చర్చలు జరిపాము, చర్చల వలన పెద్ద ప్రయోజనం కనబడలేదని అన్నారు

వారితో సంబంధాలను కొనసాగిస్తాము. వాస్తవాలను వారిచే గుర్తింప జేసేందుకు ప్రయత్నిస్తామని ఆయనన్నారు.

చర్చల సందర్భంగా మార్క్సిస్టుపార్టీ నాయకులకు మూడు ప్రశ్నలు చేయడం జరిగింది. సామ్రాజ్యవాదుల, దేశం లోపల, వెలుపల గల అభివృద్ధి నిరోధకుల, అధికార పార్టీలోని శత్రు మూకలనుండి ప్రమాదాన్ని మీరు గమనించారా? ఈ ప్రమాదాన్ని వంటిగా ఎదుర్కోగలరూ? ఈ ప్రమాదాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అధికార పార్టీలోని ప్రగతిశీల, దేశభక్తియుత శక్తులను ఎంతమేరకు కలుపుకు రాగలరూ? అనే ప్రశ్నలను వేసినట్లుగా ఆయన తెలిపారు.

నెల్లూరుజిల్లాలో మృతుల సంఖ్య 51 కి చేరిక

(విశాలాంధ్ర విలేకరి)

నెల్లూరు, డిసెంబరు 1

ఇటీవల నెల్లూరుజిల్లాలో సంభవించిన తుఫాను బీభత్సంలో యిప్పటివరకు మరణించిన వారి సంఖ్య 49 నుండి 51 కి చేరింది.

చల్లకాలువ దాటుకుండగా యిద్దరు మరణించారు.

గూడూరు, మద్రాసు మధ్య రోడ్డు మార్గాన్ని పునరుద్ధరించారు. జిల్లా కలక్టర్ శ్రీ సి. అర్జునరావు కలెక్టర్ల సమావేశంలో పాల్గొనడానికగాను హైదరాబాదు బయలుదేరి వెళ్ళాడు. ఈ సందర్భంగాతుఫానుకు గురైన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను గురించి చర్చిస్తాడు.

వెంకటగిరి, సూళ్ళూరుపేట, గూడూరు పట్టణాల్లో రక్షణ పనులేర్పాటు చేయడం, తదితర సహాయక కార్యక్రమాలు పూర్తి చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఇతర ప్రాంతాలలో సహాయక కార్యక్రమాలు ఒకటి, రెండురోజుల్లో పూర్తవుతాయన్నారు.

తుఫానుకు గురైనప్రాంతాలలో అంటురోగాలు ప్రబలకుండా నివారక చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, వరదవల్ల అనేక పశువులు మరణించినట్లు ఆయన చెప్పారు.

మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు మామూలు కార్యక్రమం రద్దయింది.

అమలాపురం తాలూకాలో మంత్రి నారాయణస్వామి పర్యటన

అమలాపురం, డిసెంబరు 1

అమలాపురం తాలూకాలో ఇటీవలి తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించే నిమిత్తం లఘువరిశ్రమల మంత్రి శ్రీ నారాయణ స్వామి నేడిక్కడికి వచ్చారు.

ఈ సందర్భంగా యిక్కడి కుడారి డ్రైన్ ఏరియాలో వేలాది ఎకరాలు నీటిలో మునిగిపోయి వుండటాన్ని అయన చూచారు. దాదాపు 200 మంది రైతులు తమ దుర్భర పరిస్థితులను మంత్రికి తెలియజేశారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి, పట్టణ కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం, తాలూకా కమ్యూనిస్టు సమితి నాయకులు శ్రీ ధనరాజు తదితరులు మంత్రిని కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు.

ఇళ్ళు కోల్పోయిన ప్రతివారికి తక్షణమే రు. 200 నగదు రుణాలు యివ్వాలని, రెండవ పంట నిమిత్తం వ్యవసాయ బడ్డు లకుగాను వారికి రుణ సౌకర్యం కల్పించాలని వారు కోరారు.

ఈ విషయంలో తనకు సాధ్యమైనంత సాయం చేస్తానని మంత్రి హామీ యిచ్చారు.

అనంతరం భట్నవల్లి, ముమ్మిడివరం ప్రాంతాలను అయన సందర్శించారు.

భారత్‌చే 5 వికెట్లకు 201 పరుగులు

140 పరుగులకే న్యూజిలాండ్ ఆలౌట్

మద్రాసు, డిసెంబరు 1

మద్రాసులో జరుగుతున్న క్రికెట్ టెస్టు పోటీలో నేడు 5 వ రోజు ఆట ముగిసే సమయానికి భారత జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది.

అంతకుముందు న్యూజిలాండ్ జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌తో 140 పరుగులకి ఆలౌట్ అయింది.

దీంతో భారత్ 319 పరుగుల ఆధిక్యతలో వుంది. రేపు ఆట చివరి రోజు.

లంచ్ విరామ సమయానికి వికెట్ నష్టపోకుండా 17 పరుగులు చేసిన భారత జట్టు లంచ్ తరువాత మొదటి గంటలో 51 పరుగులు చేసి గైక్వాడ్ వికెట్‌ను కోల్పోయింది. టీ విరామ సమయం తరువాత అమర్‌నాథ్ 59 పరుగులుచేసి భారత స్కోరు 142 పరుగులు వుండగా ఔటయ్యాడు.

రెండవ గంటలో 56 పరుగులు చేసిన గవాస్కర్, విశ్వనాథ్ వికెట్‌లను కోల్పోయింది. గవాస్కర్ 43 పరుగులు, విశ్వనాథ్ 17 పరుగులు చేశారు.

ఆఖరి క్షణంలో మంకడ్ 21 పరుగులతో ఔటయ్యాడు. ఎడెల్ 40 పరుగులతో ఆడుతున్నాడు.

మరిన్ని పరుగులు చేసి రెండవ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి లక్ష్యంతో త్వరితంగా పరుగులు చేయడానికి భారత్ ప్రయత్నించింది. రేపు ఉదయమే ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయవచ్చు.

మొదటి వికెట్ 33 పరుగుల వద్ద, రెండవ వికెట్ 86 పరుగుల వద్ద, మూడవ వికెట్ 118 పరుగుల వద్ద 4వ వికెట్ 142 పరుగులవద్ద, 5వ వికెట్ 201 పరుగులవద్ద పడిపోయాయి.

న్యూజిలాండ్ ఇన్నింగ్స్

నిన్నటి ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 84 పరుగులు చేసిన న్యూజిలాండ్ నేడు భారత స్పిన్ బౌలర్లు బేడి, చంద్రశేఖర్‌ల ధాటికి నిలువలేకపోయింది.

న్యూజిలాండ్ స్కోరు 91 పరుగులు వుండగా చంద్రశేఖర్ బౌలింగ్‌లో కిర్మాణి క్యాచ్ చేయగా టర్నర్ 37 పరుగులుచేసి ఔటయ్యాడు. ఆ తరువాత బేడీబౌలింగ్ ఒక సిక్సర్‌కొట్టి ప్రేక్షకుల కరతాళ ధ్వనులు ముగియగ ముందే బర్జెస్ 40 పరుగులుచేసి న్యూజిలాండ్ స్కోరు 99 వుండగా ఔటయ్యాడు. ఆ తరువాత న్యూజిలాండ్ జట్టు పెంట వెంటనే వికెట్లను కోల్పోయింది.

బేడి 16.4 ఓవర్లుబౌల్‌చేసి 48 పరుగులు ఇచ్చి 5 వికెట్లను తీసుకున్నాడు. ఇందులో వాలుగు మైడెన్ ఓవర్లు వున్నాయి. చంద్రశేఖర్ 16 ఓవర్లు బౌల్‌చేసి 28 పరుగులు ఇచ్చి 3 వికెట్లను తీసుకున్నాడు. ఇందులో 5 మైడెన్ ఓవర్లు వున్నాయి.

వికెట్ల పతనం 1/17, 2/37, 3/91, 4/99, 5/101, 6/103, 7/133, 8/13 , 9/136.

లంచ్ విరామ సమయానికి 35 నిముషాల ముందుగా న్యూజిలాండ్ జట్టు ఆలౌట్ అయింది.

చైనా పార్లమెంటు ఉపాధ్యక్షులుగా చౌ ఎన్ లై భార్య

పీకింగ్, డిసెంబరు 1

ఛైర్మన్ హువా మరణానంతరం ప్రధానమంత్రిగా చైనా నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (పార్లమెంటు) స్థాయీ సంఘ సమావేశం నిన్న పెకింగ్‌లో ప్రారంభమయింది.

కీ. సే. చౌ ఎన్ లై భార్య శ్రీమతి టెంగ్ ఇంగ్-చావోను పార్లమెంటు ఉపాధ్యక్షురాలిగా నియమించాలని ఛైర్మన్ హువాకోఫెంగ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని సమావేశం ఆమోదించిందని సిన్హువా వార్తా సంస్థ తెలిపింది.

రాష్ట్రీయ కాంగ్రెసు ప్రకారం నిన్న మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రారంభమయిన ఈ సమావేశానికి శ్రీమతి సూంగ్ చింగ్‌లింగ్ (శ్రీ సే సన్ యట్ సేన్ భార్య) అధ్యక్షత వహించారు.

రక్షణమంత్రి ఏ పీన్-ఇంగ్, పెకింగ్ మేయర్, పార్లమెంటు ఉపాధ్యక్షులైన సవూపే హాజరయారు.

ఛైర్మన్‌గా హువా నియామకం,నలుగురి ముఠా తొలగింపును హర్షిస్తూపూపే ప్రసంగించారు.

"నియామకాలు, తొలగింపులు" కూడా ఎజెండాలో ఉన్నాయని సిన్హువా పేర్కొంది. కానీ వివరాలు తెలియవు.

స్థాయీ సంఘం ఎన్ని రోజులు సమావేశమవుతుందో, ముఖ్యమైన నాయకత్వ స్థానాలకు నియామకాలు జరగనున్నాయో లేదో తెలుపలేదు.

సమావేశంలో ఛైర్మన్ హువా ఇలా అన్నాడు. "వ్రస్తుతనేషనల్ పీపుల్స్‌కాంగ్రెస్ సమావేశంలో స్థాయీ సంఘ ఉపాధ్యక్షవదవికి కామ్రేడ్ టెంగ్ ఇంగ్-చావో నామినేషన్‌ను చర్చకై స్థాయీ సంఘం ముందుంచడానికి కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ తరపున నేను కూడా సంతోషిస్తున్నాను. దీనిని (నామినేషన్‌ను) మావో ఆయన మరణానికి ముందు ఆమోదించాడు"

భారత, అమెరికాల మధ్య మైత్రీ, సహకార సంబంధాలు

అమెరికా ప్రజల వాంఛ అదేనని ఫోర్డ్

వాషింగ్టన్, డిసెంబరు 1

అమెరికా ప్రజలు, ప్రస్తుత ప్రభుత్వమూ రాబోయే నూతన ప్రభుత్వమూ భారత్ అమెరికాల మధ్య ప్రగాఢమైత్రీ, సహకార సంబంధాలు కోరుకుంటాయని అధ్యక్షుడు ఫోర్డ్ "హామీ" యిచ్చారు.

అమెరికా రాయబారిగా కొత్తగా నియమించబడిన శ్రీ కేశవ్‌సింగ్ అధికార నియామక పత్రాలను స్వీకరిస్తూ ఆయన పై విధంగా హామీ యిచ్చారు.

ఉభయ దేశాల ప్రయోజనాలమధ్య ఘర్షణేమీ లేదని, ప్రస్తుతం ఉభయ దేశాలమధ్య మంచి సంబంధాలున్నాయని, వాటిని మరింత పటిష్టం చేయడానికి అవకాశమున్నాయని పోర్డు అన్నారు.

శ్రీ కేశవ్ సింగ్ వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ఫోర్డుకు తన నియామక పత్రాలు సమర్పిస్తూ రాష్ట్రపతి వక్కుద్దీన్ అలీ అహ్మద్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అభినందన సందేశాలను అందజేశారు.

"మన ఉభయ దేశాల మధ్య చాలా దూరం వున్నప్పటికీ, సంస్కృతి,చరిత్రలో వ్యత్యాసం వున్నప్పటికీ ఉభయులకు సమాన హితం చేసేవి కూడా వున్నాయని శ్రీ ఫోర్డు అన్నారు.

దక్షిణాసియాలో పరిస్థితిని వ్రస్తావిస్తూ, ఆ ప్రాంతంలో శాంతి స్థాపనకు మీ దేశం చేస్తున్న కృషిని మా ప్రభుత్వం గుర్తించి అభినందిస్తున్నదని అయన అన్నారు.

దక్షిణాసియా ప్రజలకు ఆర్థిక ప్రగతి, సామాజిక న్యాయం చేకూర్చే కార్యక్రమాన్ని నిరంతరం ఘర్షణ, తీవ్రమైన రాజకీయ చర్చలు జరిపాయని, చర్చల వలన పెద్ద ప్రయోజనం కనబడలేదని అన్నారు

వారితో సంబంధాలను కొనసాగిస్తాము. వాస్తవాలను వారిచే గుర్తింప జేసేందుకు ప్రయత్నిస్తామని ఆయనన్నారు.

మన దేశం స్వావలంబనకూ, స్వాతంత్ర్యానికీ నూరో పెద్ద ముప్పు బహుళజాతి కంపెనీలనుండి వస్తోంది. ఈ కంపెనీలు గుత్త పెట్టుబడిదార్లతో సహకార ఒప్పందాలు చేసుకుంటున్నాయి

పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి శ్రీ ఎర్రా నారాయణస్వామి పర్యటన

పరదలకు గురైన ప్రాంతాల సందర్శన

భీమవరం, నవంబరు 30

పశ్చిమ గోదావరి జిల్లాలో యిటీవల సంభవించిన తుఫానుకు గురైన ఏజెన్సీ, వింతలపూడి, తాడేపల్లిగూడెం, భీమవరం, తాలూకాలలో లఘువరిశ్రమల మంత్రి శ్రీ ఎర్రా నారాయణస్వామి పర్యటించారు.

బారేడ్లాపలం తమ్మిలేరు, ఎర్రచాలువ, రాళ్ళగరువు, జల్లేరు నదులు పరీవాహక ప్రాంతాలు పరదలలో మునిగి తేలుతున్నాయని ఆయన పత్రికల వారికి తెలిపారు.

ఈ పరదవల్ల పొలాలు మునిగిపోవడమేగాకుండా పంటలకు కూడా నష్టం సంభవించిందన్నారు. అలానే కొల్లేరు పోలాలు దెబ్బతిన్నాయి. పరిణామంగా కొల్లేరు రైతుల ఆర్థిక పరిస్థితి దుర్భరంగా తయారైంది. నిట్ వరకు పొలాల్లో నీళ్ళున్నాయి, మరుగు నీరు నిలిచి వుందని ఆయన తెలిపారు.

రెండవ పంట వేసుకునేందుకుగాను 4 లక్షల ఎకరాలకు ఏరియాకొట్టం కలుగజేయడం జరుగుతుందని ఆయన ప్రకటించారు.

రైతులకు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు లాంటి అన్ని వ్యవసాయ ఉపకరణాల సౌకర్యం కల్పిస్తామని, సహకార బ్యాంకులద్వారా పరపతి సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఆయన హామీ యిచ్చారు.

ఉత్పత్తిదారుల లెవీని రద్దుచేసినందుకు కొనసమండలి సభ్యులు శ్రీ నెక్కంటి వెంకట జనార్దనరావు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

లెవీ రద్దుతో పరిణామాన్ని కొనుగోలు చేయడానికి మార్కెట్టుకు వ్రయాణించి రైతులు ఆదుకోవలసిందిగా అయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

చేపవ్యర్థులపై ఆధారపడి జీవిస్తున్న చేనేతదార్లు, కార్పెంటర్లు యితర బలహీన వర్గాల ప్రజలు తుఫానువల్ల తమ పరికరాలను పోగొట్టుకున్నందున వారికి కూడా సహాయం అందచేయాలని ఆయన కోరారు.

అంజనేపల్లిలో మార్క్సిస్టు పార్టీకి రాజీనామాలు

హైదరాబాదు, డిసెంబరు 1

మిర్యాలగూడ తాలూకా అంజనేపల్లి మార్క్సిస్టు పార్టీ సభ్యులు నాయకులు 13 మంది మార్క్సిస్టు పార్టీలో సంబంధాలు తెగతెంపులు చేసుకున్నారు.

అంజనేపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ కందుకూరి రామరెడ్డి అధ్యక్షతన గత శుక్రవారం నాడు అంజనేపల్లిలో సమావేశమై పై నిర్ణయాన్ని ప్రకటించారు.

కొత్త పరిణామాలు ప్రజాతంత్ర ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళడంలో మార్క్సిస్టు పార్టీ అవలంబిస్తున్న ధోరణి ఎలాంటి పరిణామాలను ఇస్తుందో అనే విషయం అటు అమెరికా, బ్రిటన్‌లు, యిటు శ్వేత జాతి మైనారిటీ ప్రభుత్వ ప్రధాని స్మిత్ తెలుసుకోవడం మంచిది.

రొడీషియా పై జెనీవా మహాసభలో చర్చల సరళి

రొడీషియాలో అత్యధికుల పాలనకు యిన్నాళ్ళు మోకాలొడ్డుతూ యీ జన్మలో ఆ పని జరగదని బింకాలు పలికిన శ్వేతజాతి దురహంకార ప్రభుత్వ ప్రధాని ఇయాన్ స్మిత్ వచ్చే రెండు సంవత్సరాల్లో అక్కడ మెజారిటీ పాలనకు ఏర్పాట్లు చేస్తామని ఆంగ్లో - అమెరికన్ పథకంలో భాగంగా ప్రకటించారు. తర్వాత జెనీవాలో రొడీషియా స్వాతంత్ర్య సమస్యపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. 1977 డిసెంబరు లోపల అంటే 12 మాసాలలో జింబాబ్వే ప్రజలకు స్వాతంత్ర్యం ప్రకటించాలని మెజారిటీ ప్రజల ప్రభుత్వ స్థాపనా క్రమం పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ సమస్తున్న జింబాబ్వే జాతీయ నాయకులు జెనీవా మహాసభకు అధ్యక్షత వహిస్తున్న బ్రిటిష్ ప్రతినిధి ఐవర్ రిచర్డు విజ్ఞప్తి మేరకు స్వాతంత్ర్య ప్రకటన తేదీని 1978 మార్చి వరకు పొడిగించడానికి అంగీకరించారు తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి తీసుకోవలసిన చర్యల దృష్ట్యా జాతీయ నాయకులు కొంత వాస్తవ వైఖరిని ప్రదర్శించి స్తంభించిపోయిన జెనీవా మహాసభ చర్చలు పునరుద్ధరించడానికి అవకాశం కల్పించడం హర్షణీయమైన అంశం.

ఇకపోతే తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుపై ఇయాన్ స్మిత్ పెట్టిన మెలికలు అన్నిన్ని కావు. అల్పసంఖ్యాక శ్వేతజాతీయుల పట్టు యింకా కొనసాగాలన్న దుర్బుద్ధితో తాత్కాలిక ప్రభుత్వంలో రక్షణ, పోలీసు శాఖలు తమకే ఉండాలన్న గొంతెమ్మ కోర్కెతో సహా అనేక హిరణ్యాక్ష వరాలు కోరాడు. కానీ జాతీయ నాయకులు ఇయాన్ స్మిత్ ప్రతిపాదనలోని ఆంతర్యాన్ని, దుష్టబుద్ధిని గమనించారు. స్వాతంత్ర్య పోరాట యోధులపై దారుణ కాండను కొనసాగిస్తూనే జెనీవా చర్చల్లో బేరసారాలు చేయడానికీ, తమ విపరీత బుద్ధి ద్వారా జెనీవా చర్చలను భగ్నం చేయడానికీ ప్రాతిపదికలు ఏర్పాటుచేసే యీ ప్రతిపాదనలను అంగీకరించేది లేదని స్వేచ్ఛా స్వాతంత్ర్య వాతావరణంలో వయోజన ఓటింగ్ ఆధారంగా ప్రధాని, ప్రభుత్వ ఎన్నిక జరగాలని జాతీయ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

పైగా ఇయాన్ స్మిత్ మంత్రివరంలో కరుడుగట్టిన కొంతమంది జెనీవా చర్చలను తూట్లు పొడవాలని ప్రయత్నిస్తున్నారు కూడా. జెనీవా చర్చలు విఫలమైనాయన్న నాకుతో అమెరికా తదితర పెట్టుబడిదారీ దేశాలనుండి పెద్దఎత్తున యింకా ఆయుధాలు సేకరించే యత్నంకూడా జరుగుతున్న విషయం అందరు ఎరిగిందే. పైగా అమెరికా విదేశాంగ మంత్రి కిసింగర్ కూడా యిదే పద్ధతిలో అభయ హస్తం యిచ్చాడని స్వయంగా స్మిత్ ప్రకటించాడు. రొడీషియా సహాయం పేరుతో కోట్లాది డాలర్లతో ఒక పథకాన్ని రూపొందించిన సయాన్ వలసవాద పెట్టుబడిదారీ దేశాల కుట్ర వెనుక అసలు రహస్యం కూడా యిదేనేమో చూడవలసివుంది.

రొడీషియాలో తమ కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న దురుద్దేశ్యంతోనే అమెరికా, బ్రిటన్‌లు వున్నాయని తాత్కాలిక ప్రభుత్వంలో రక్షణ, పోలీసుశాఖలను శ్వేతజాతివారికి కట్టబెట్టే యత్నం యిందులో భాగమేనని జింబాబ్వే దేశభక్తియుత సంఘటన నాయకులు రాబర్టు ముగాబే, జోషువా ఎన్ కోమాలు యిటీవల స్పష్టీకరించారు. ఇదివరకే స్మిత్ కొందరు "తెనాతీ" గిరిజన నాయకులకు ప్రభుత్వంలో స్థానం యివ్వడాన్ని చూస్తే యీ కుట్రలు తేటతెల్లమవుతాయి.

ఏమైనా 'అంతర్యుద్ధాన్ని' నివారించి స్వాతంత్ర్య ప్రదాన క్రమాన్ని శాంతియుతంగా అమలుపరచడానికి జాతీయ నాయకులు అన్ని వేళలా సంసిద్ధతను వ్యక్తం చేస్తున్నారు. జెనీవా చర్చలు కొనసాగించాలన్న వారి అభిప్రాయమే యిందుకు నిదర్శనం. కానీ యీ క్రమానికి అవరోధాలు సృష్టించి అడుగడుగునా అడ్డం పడుతూంటే శాంతియుతమైన అవకాశాలను ఎదురుకొడుతుంటే కాగల కార్యం గంధర్వులే చేసారన్న విషయం అటు అమెరికా, బ్రిటన్‌లు, యిటు శ్వేతజాతి మైనారిటీ ప్రభుత్వ ప్రధాని స్మిత్ తెలుసుకోవడం మంచిది.

మూడు వారాల్లోనే రొడీషియాలో మెజారిటీ తాత్కాలిక ప్రభుత్వం

ఆఫ్రికా జాతీయ నాయకుల డిమాండ్

జెనీవా, డిసెంబరు 1

మూడు వారాల లోగానే రొడీషియాలో జాతీయ తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఆఫ్రికా జాతీయ నాయకులు జోషువాకోమో, రాబర్టు ముగాబేలు నిన్న ఇక్కడి కోరారు.

ప్రధానమైన అధికారాలన్నీ ఆఫ్రికా జాతీయులకే అప్పగించాలని వారు విజ్ఞప్తి చేశారు.

డిసెంబరు 20 వ తేదీనుంచి బ్రిటిష్ ప్రభుత్వం రెసిడెంట్ కమిషనర్‌ను నియమించాలని కోరారు. జెనీవా ఒప్పందాన్ని పూర్తిగా అమలుపరచే బాధ్యతలను రెసిడెంట్ కమిషనర్‌కు అప్పగించాలని కూడా వారు డిమాండ్ చేశారు.

రొడీషియా సమావేశం బ్రిటిష్ ఛైర్మన్ టవర్ రివర్తతో గంట సేపు చర్చించిన అనంతరం ఆఫ్రికా జాతీయ నాయకులు తమ డిమాండ్లు జాబితాను విడుదలచేశారు.

ఏర్పాటు చేయబోయే తాత్కాలిక మంత్రి వర్గానికి కార్యనిర్వాహక అధికారాలతో సహా అన్ని పార్లమెంటు అధికారాలు కూడావుండాలని వారు కోరారు.

రిచర్డు వ్యాఖ్య

ఆఫ్రికా జాతీయ నాయకుల డిమాండ్లు అవాస్తవికమైనవని రొడీషియా ఛైర్మన్ టవర్ రివర్స్ వ్యాఖ్యానించారు.

సమావేశాన్ని నడిపే బాధ్యత ఛైర్మన్‌దే కాని ఏదైనా ఒక ప్రతినిధివర్గానిది మాత్రం కాదు" అని అయన అన్నారు.

స్మిత్ వైఖరిపై వివరణ

సాల్సబరి, డిసెంబరు 1

జెనీవా శాంతి చర్చల్లో వెందని పార్లమెంటు ఉద్దేశం రొడీషియా ప్రధాని ఇయాన్ స్మిత్‌కు చేరని అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

వచ్చే గురువారం స్మిత్ తిరిగి జెనీవా చర్చల్లో పాల్గొనడానికి వెళుతున్నారన్న వార్తలను అధికార ప్రతినిధి తిరస్కరించారు.

ఇయాన్‌స్మిత్ మూడువారాల క్రితం జెనీవా చర్చల నుంచి ఉపసంహరించుకొనకుండా ప్రయాణం చేసే రైల్వే ప్రయాణీకుల నుండి ప్రతి రోజూ రైల్వేలు రు. 88 వేలను వసూలు చేస్తున్నాయి.

తెఖులు

కామర్స్ లెక్చరరేలేని కడిరి డిగ్రీ కళాశాల!

మహాశయా !

కడపజిల్లా కడిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల 1976 నవంబర్ 23వ ప్రారంభింపబడింది. కానీ అప్పటినుండి యిప్పటివరకు కామర్స్ లెక్చరర్ లేడు.

ఒకరు రెండునెలలువుండిబదిలీఅయ్యారు. ఇప్పటికైనా యీ పరిస్థితిని దొలగించి విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతున్నాం.

ఇట్లు
వి. వి. కృష్ణారెడ్డి,
వి. రామకృష్ణారెడ్డి
వి.రాం. (రెండవ సంవత్సరం
విద్యార్థులు కడిరి ప్రభుత్వ అర్టు కళాశాల.

తాలూకా కేంద్రానికికూడా సకాలంలో రాని

"దేవుడే గెలిచాడు" లో ఒక సన్నివేశం

చిత్రసమీక్ష

దేవుడే గెలిచాడు

ఆత్మలకు, పునర్జన్మలకు సంబంధించి పరిశోధన జెన్న జరుగుతున్నా, చనిపోయిన వారెవరికి ప్రేమ, మమకారం మధ్య నుంచి మనిషి మనస్సు (ఆత్మ)దోబలమైన బంధ పెంటిమెంటును దోచింది, చక్కని కథలో, చిక్కని కథనంతో రంగులలో అద్భుతంగా చిత్రీకరించ బడిన చిత్రం తన సాహసాన్ని, తెలివి, తెగువగల విజయ నిర్మాత సహకారాన్ని నిరూపించి కృష్ణ సమర్పించిన "దేవుడే గెలిచాడు."

ఓ ఎస్టేటు యజమాని కొడుకు విజయ్. ఎస్టేటులో పనిచేసే ఒకతని కూతురు రజని. ప్రేమగా మారిన వాళ్ళిద్దరి ఎరవయం చెట్టు పుట్టలు, కొండలు, కోనలు మధ్యవరవడించి "రజనీ.....విజయ్".....అంటూ పాడింది. ఆడింది. కాని కోరికలు తీరలేదు ఆశలు పండలేదు. మేనమామను గిరి ద్వేషానికి రజనీ బలై పోయింది.

అయినా పెళ్ళాడిన సావిత్రి అప్యాయత అమాయకత్వం, అనురాగం విజయిని మళ్ళీ మనిషిని చేసింది. చెల్లెలే మరో ప్రాణమైన అనురాగమూర్తి సావిత్రి అన్న డాక్టర్ వేణు. అంతా కలసి ఎస్టేటులో పుండగా ఆశలు తీరని రజని 'ఆత్మ' సావిత్రికి కనిపించి, కలవర పరిచింది. చివరకు అపాకరీరాన్నే ఆవహించింది. సావిత్రి ఆత్మ బలహీనమై, సావిత్రి రజనిగా వ్యవహరించింది. ఆశలు తీర్చుకొనేందుకు ఆరాట పడింది. అనుమానం అందరికీ కలిగిన, కథవరంతో, అంతా కనిపెడుతున్న వేణు రజనీ ఆరాటానికి అడ్డుకట్టయి నిలిచాడు. "దేవుడున్నాడన్నాడు" - అంతకన్నా అరికడైనశక్తి "ఆత్మ"జున్నదన్నది రజనీ. రజని తల్లి మనసులో మంచితనం 'దేవత'గా సాక్షాత్కరించి రజనీ ఆత్మ అనంతంలో కలసిపోవడంతగా "దేవుడే గెలిచాడు" అన్నది ఆ కథ.

ఇక కథనం పరిశోధన అంతానికి పరిమితమైన అప్యాయతలకు, అనురాగాలకు మధ్య సెంటిమెంటురోపాటు ఉత్కంఠతకలిగేలా, థ్రిల్ అనిపించేలా అనువైన లోకిష్టలతో నన్ని వేళాలను కూర్చడంలో విజయ నిర్మాత స్క్రీన్ప్లే, దర్శకత్వ ప్రత్యేకత, హృద్యంగా, అద్భుతంగా చిత్రీకరించడంలో పుష్పాల గోపీకృష్ణ కెమెరా ప్రతిభ పోటీ పడ్డాయి. "విజయ్ రజనీ" పాట జలపాతాల నవ్వుతిరో, కొండల బారులమధ్య గువ్వల్లా గుసగుసలాడుతున్నట్లు సువర్ణగా చిత్రీకరించారు.

ఈ కాలం...పని రాలాలు ప్రతకాలి" పాట పదే పదే వలుపుతూ ఉత్కంఠతో పాటు హృదయాలను హత్తుకుంటుంది.

అలా రామలింగయ్య, సూర్యకాంతం పాత్రల అధునిక రీతి వేషధారణకు అమాయకత్వం నిండిన రమాప్రభ బుద్ధులు బుద్ధి చెప్పడంలో సంస్కారానికి చోటివ్వడం గొప్పగా వుంది.

ప్రేమ పరవశంతో పరుగులు తీసి పడుచు రజనిని, పెళ్ళాడి ప్రేమతో పాటు కట్టు, బొట్టు అమాయకత్వంతో అకట్టుకున్న సావిత్రిపాత్రరూపకల్పన,స్వభావాలదిన్నత్వమున్నా, రజనీ పాత్రతో పెన్నిరాజై నిర్మాత మురిపించినా, రెండు పాత్రల స్వభావాన్ని ప్రతిభావంతంగా ప్రదర్శించడం నటిగా విజయ నిర్మాత విశేషం. విజయ్‌గా కృష్ణ, వేణుగా జగ్గయ్య చాలా గ్లామరసగా, హుందాగా నటించారు. మోహన్‌బాబు మున్నితమైన విలనీ బాగుంది.

బాధయుక్తమైన అన్నలాదార్య మాటలతో ప్రయోగాన్ని కూడా అర్థవంతంగా చూపే కొత్త రసంతో రమానంద్, ఎస్. రమబాబ్ నిర్మించిన యీ విజయకృష్ణ మూవీస్ చిత్రాన్ని ఆంధ్రలో తారక రామారావు విడుదల చేశారు.

—వీ రా.

జర్నలిస్టుల సభలో పద్మశ్రీ శ్యాంబెనగల్

రురల్ ఇంటర్నేషనల్ అధినేతలు శ్రీ కేశన జయరామ్, శ. వెంకట్రామరెడ్డి, పద్మశ్రీ శ్యాంబెనగల్ పరిచయాన్ని యూనిలేవర్ 'బోళ' భవంతిలో - ఆంగ్ల, తెలుగు, తమిళ, మళయాళ, కన్నడ,ఉర్దూ, సింహళ పాత్రికేయ ప్రముఖుల కు కలుగజేశారు. శ్రీ ఆంధ్ర. బి. యస్. రెడ్డి, శ్యాంబెనగల్ యితర ప్రముఖులను "అతిథ్యావసరికా" మీదికి ఆహ్వానించారు.

శ్రీ బి. యస్. రెడ్డి అధ్యక్షోపన్యాసంలో నేను శ్రీ బెనగల్‌కు అపరిచిత వ్యక్తిని. కాని బెనగల్ మనందరికీ సుపరిచితవ్యక్తి. తెలుగు భాషలోని మన్నత్యాన్ని గుర్తించిన శ్రీశ్యాం తెలుగు చిత్రానికి దర్శకుడై ఈనాటి యువ దర్శకులకు మార్గదర్శి కాగలడని ఆశిస్తూ వారి చిత్రం తెలుగుదేశానికేగాక-అంతర్జాతీయ చిత్రలోకానికే తలమానికం కాగలదని శ్రీ బెనగల్‌కు శుభాకాంక్షలు అందించారు.

పారితోషికం కాదు....

శ్రీ డి. వి యస్. రాజు శ్రీ బెనగల్‌పట్ల తన గౌరవభావాన్ని ప్రకటిస్తూ వారి తెలుగు చిత్రసీమకాక గుర్తింపుగా పిల్చొచ్చాడు. చిత్ర పరిశ్రమ నేడు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ. ప్రభుత్వం చిత్ర పరిశ్రమపై సద్భావం పెంచుకొని తగిన చేయూత నివ్వవలసిందని కోరారు.

రెడ్డి రూపాయల పారితోషికంలో నిర్మాత పంపోషిందలేదని,వినిపిస్తుంటే నవన్నులవారం నుండి నిర్మాత బయటపడే చిత్రసీమలో అక్షరాలకు అక్షరాలు సంపాదించుకోలేకపోయిన నిలదేట్లు తగు సహాయం చేయాలన్నారు.

ఆత్మ పరిశీలన

కొయిలీ అధినేత శ్రీ యం. ఎస్. రెడ్డి మాట్లాడుతూ జాతీయ బహుమతి రాలేదన్న నిరాశతో మాట్లాడే బదులు జాతీయ బహుమతి అందుకున్న స్థాయిలో మనం చిత్రాలు నిర్మించాలా అని ఆత్మపరిశీలన చేసుకోవాలి మంచిదన్నారు.

శ్రీ శ్రీ ప్రసంగిస్తూ బెనగల్ "మన యింటి పెరటిపెట్టు" అని బెనగల్ నుంచి దిన్న చిత్రాలు వస్తాయని, బెనగల్ నిర్మించే తెలుగు చిత్రం విశ్వవ్యాప్తి పొందగలదని ఆశిస్తున్నానన్నారు.

శ్రీ త. పుల్లయ్య ప్రసంగిస్తూ, కాంతారావు, బి. యస్. సత్యనారాయణ ప్రముఖుల తర్వాత బెనగల్‌తో మరో నూతనాధ్యాయం ప్రారంభం అవుతుందని ఆశిస్తున్నాను. లక్ష్యశుద్ధితో తీసే బెనగల్ చిత్రాలకి అంతర్జాతీయ ఖ్యాతి లభించగలదని పేర్కొంటూ కేవలం నిర్మాత, దర్శకుల్లోనే గాక నటీనటుల్లో కూడా మార్పు రావాలని కోరారు.

శ్రీ త్రిలోక్‌చందర్ ప్రసంగిస్తూ పాంచేశ్వర విలువలన్నీ సమకూర్చుకుండిన వారు బాటిచదర్శనులుఅవగాహనలేకుండా నాడు చిత్రంతక్కువదిగా పరిగణిస్తగల్లారాని అనిపిస్తోంటూబెనగల్ లాంటివాళ్ళుంటే వారి దక్షిణవారతానికి తలమానికం కాగలదని భావిస్తున్నానన్నారు.

లిపస్టిక్ కూడా లేకుండా వాణిశ్రీ....

ఈచిత్రంలో ప్రధాన పాత్ర పహిస్తున్న వాణిశ్రీ ప్రసంగిస్తూ శ్రీ బెనగల్ చిత్రంలో నటించడం తన అదృష్టమని, ఎలాంటి చేకట్ కనీసం లిపస్టిక్ కూడా లేకుండా యీ చిత్రంలో నటిస్తున్నానని తెలిపారు.

నిర్మాత శ్రీ కేశనజయరాం. కృతజ్ఞతలు తెలపడంతో సభ ముగిసింది.

"సావాసగాళ్ళు" రమాప్రభ, సగేష్, అల్లు రామలింగయ్య

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు భవనముల శాఖ
ప్రజా పనుల విభాగము
ఫోను : 863

తంతి : సూపరింటెండింగ్
ఇంజనీయరు, రహదార్లు,
భవనముల శాఖ వారి
కార్యాలయము, కర్నూలు.

చిట్ టెండరు నోటీసు

నెం. 17/76-77 ది. 19-10-76

ఈ దిగువ కనబరచిన పనులకు 'లమ్‌సమ్' కంట్రాక్టు పద్ధతి పైన సూపరింటెండింగ్ ఇంజనీయరు, రహదార్లు భవనముల శాఖ 'బి' క్యాంపు కర్నూలు వారిచే నీలు వేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ ప్రజా పనుల శాఖలో తపసుగుంటయిన తరగతులలో నమోదు చేయుంచు కొనబడిన కాంట్రాక్టర్లు మరియు పేరు పొందిన కంపెనీల పద్దనుండి క్రింద 8 వ కాలములో కనబరచిన కంట్రాక్టర్ల నుండి 16.12.76 వ తారీఖున సాయంత్రము 3.00 గంటలవరకు హిందూ దేశ కాలమానము ప్రకారము తీసుకొనబడును. అదే రోజున 3.30 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచేతగాని తెరువబడును.

1. టెండరు షెడ్యూల్సు కొరకు పంపనున్న దరఖాస్తులను 6 వ కాలములో ఉదహరించిన ఆయా పనులకు సంబంధించిన పైకము టెండరు షెడ్యూళ్ళ కొరకు గాను 5 వ కాలములో కనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరువారి ఖాతాకు '882 ప్రజా పనుల రిమిటెన్సు 111 అదర్ రిమిటెన్సు' జమలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ట్రెజరీలో జమ కట్టి సదరు చలాను వారి దరఖాస్తులతో తప్పక జతపరచ వలయును. 5 వ కాలములో కనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు పేరుమీద జమకట్ట బడిన డ్రాఫ్టు డిమాండు డ్రాఫ్టులు, పోస్టలు ఆర్డర్లుకూడా టెండరు షెడ్యూలు ఖరీదు నిమిత్తము అంగీకరించ బడవు. 'కాల్ డిపాజిట్ల' గాని మరియు యితరమైన డిపాజిట్లుగాని అంగీకరించ బడవు. ఏ పరిస్థితులలోను ఒకసారి చెల్లించిన టెండరు షెడ్యూళ్ళ పైకము వాపసు చేయబడదు.

2. పై నుకహరించిన రీతిగా దరఖాస్తులు టెండరు షెడ్యూల్సు కొరకుగాను 1.12.76 వ తారీఖున సాయంత్రము 5.00 గంటల వరకు స్వీకరించబడును. తరువాత వచ్చిన దరఖాస్తులు గమనింప బడవు.

3. అర్హతగల దరఖాస్తు దారులకు 8.12.76 వ తారీకు నుండి 10.12.76 వ తారీకు వరకు ఆఫీసు పనిచేయు కాలములో టెండరు షెడ్యూలు యివ్వబడును. టెండరు షెడ్యూల్సు పోస్టులో ఎట్టిపరిస్థితులలోను పంపబడవు.

4. (బి)వ కాలములో కనబరచిన ప్రథమ ధరావత్తు సొమ్ము 843 సివిల్ డిపాజిట్సు.1 రెవిన్యూ డిపాజిట్సు'లకు అయా పనుల కెదురుగా 6 వ కాలములోపైన ఉదహరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు వారి ఖాతాకు జమకట్టవలయును. ట్రాను డిమాండు డ్రాఫ్టులుకూడా అంగీకరించబడును. చెక్కులు గాని మరి యే యితర డ్రాఫ్టులుగాని అంగీకరించబడవు. బ్యాంకు గ్యారంటీద్వారా 4 వ కాలములో జమ పరచవలసిన సొమ్ము ట్రాను డిమాండు డ్రాఫ్టుద్వారా ప్రథమ ధరావత్తు కట్టినరిదిగానే అగ్రిమెంటు వ్రాయు సమయమున జమ పరచవచ్చును. చీఫ్ ఇంజనీయరు రహదార్లు భవనములశాఖ వారికి, ఒకేసారిగా, 50,000 రూపాయలు ధరావత్తు సొమ్ము కట్టి, తపసుగుణ సరుపాయములు పొందియున్నవారు, 3 వ కాలములో కనబరచిన ధరావత్తు సొమ్ములో 2/3వ వంతు కట్టిన చాలును.

5. అవసరముగా వాని, ప్రథమ ధరావత్తు లేకుండా వాని సమర్పించబడిన టెండర్లు అభివృద్ధిగా నిరాకరించ బడును.

6. ఏ అవాంతరకారణములచేత నైనను టెండరు స్వీకరించి డేటిన వాయిదాయము మూయబడిన యెడల టెండరు తెరిగి వాయిదాయము పనిచేయు రోజున ఎన్నడినను ఐదిన వేళ యందు స్వీకరించ బడును.

7. సూపరింటెండింగ్ ఇంజనీరు ప్రజా పనుల రహదార్లు భవనములశాఖ కర్నూలు వారు ఏ టెండరు అయినను అన్ని టెండర్లను ఏ కారణము సుదహరించకయే నిరాకరించుటకు సర్వాధికారము కలిగి యున్నారు.

సం. సయ్యద్ బాసా మొహిద్దీన్
సూపరింటెండింగ్ ఇంజనీయరు,
'ఆర్. అండ్ బి.' కర్నూలు సర్కిలు,
కర్నూలు-2

DIPR/1733/76

"ఏడడుగుల అనుబంధం"

సహనంతోను దీక్షతోను స్త్రీలు ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొని కార్యం సాధింపగలరనే సత్యాన్ని నిరూపించినచిత్రాన్ని దాటూ ఇంటర్నేషనల్ బ్యానరుక్రింద జయసుధ ప్రభాకరరెడ్డి నారాయణరావు, గిరిదాసు, కృష్ణుడుహరివిజయలక్ష్మి,కె వి. చలం.హనా. రాని కొండలరావు, మిక్కిలినేని దేవదాసు మున్నగువారితో శ్రీ కాళంది వెంకటేశ్వర రావు (గుంటూరు) నిర్మిస్తున్నారు.

పద్దిపట్ల సూరి కథ, మాటలు, పద్మకవి సంగీతం, దేవదాసు ధాసు, దిలీప్ సింగ్ కళ నిర్వహిస్తున్న ఈ చిత్రం దర్శకుడు శ్రీ లక్ష్మీదీపక్. ఆంధ్రలో విజయావారు విడుదల చేస్తున్న ఈ చిత్రం యిప్పటికి పని తీర్పును పైగా పూర్తి అయింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనుల (రహదారులు మరియు భవనములు)శాఖ

చిట్ టెండరు నోటీసు నెం. 46/76-77 ది. 18.11.76

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై సూపరింటెండింగు ఇంజనీరు, రహదారుల శాఖ విశాఖపట్టణము వారిచే నీలువేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ సదుపాయపరిచిన తరగతికి చెందిన కంట్రాక్టర్లు. మరియు పేరు పొందిన కంపెనీల పద్దనుండి పి. డబ్ల్యు. డి. భవనములు పనికి టెండరు పెట్టుటకు అర్హులైన కంట్రాక్టర్లు నుండి కోరబడుచున్నవి. టెండర్లు ది. 4.1.77 సాయంత్రం గం॥ 3.00 వరకు రీసుకొనబడును. అదే రోజున టెండర్లు 3.30 గం॥లకు తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	ధరావత్తు సొమ్ము: టెండరుతో పాటుడిమాండు డ్రాఫ్టు లేక చలాను ద్వారా	ధరావత్తు సొమ్ము: అగ్రిమెంటు సమయమున బ్యాంకు గ్యారంటీ ద్వారా	ధరావత్తు సొమ్ము ఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు కట్టవలసినది	టెండరు షెడ్యూలు అరీదు అమ్మకపు పన్నుతో సహా	పని పూర్తి కాలపరిమితి	పనికి టెండరు పెట్టుటకు అర్హులైన కంట్రాక్టర్లు
1	6 వ నెంబరు జాతీయ రహదారి మద్రాసు కలకత్తా రోడ్డు పై 604 / 6480 నుండి 609 / 7 (విశాఖపట్టణము భువనేశ్వరము రోడ్డు కి. మీ. 183 00 నుండి 191.00 వరకు వెడల్పు చేయుట బలపరచుట, మిగిలిన పని.	7,605	5070	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రహదారులుమరియు భవనముల శాఖ రాజమండ్రి రహదారుల డివిజను శ్రీకాకుళం	104-26	12 నెలలు	రెండవ తరగతి ఆ పైన తరగతికి చెందిన కంట్రాక్టర్లు

2. టెండరు పత్రములు కొరకు అప్లికేషన్లు ది. 22-12-76 వరకు రీసుకొనబడును.

3. టెండరు షెడ్యూలు ఖరీదు గవర్నమెంటు ట్రజరీలో "882 పి. డబ్ల్యు. రెమిటెన్సు, III అదర్ రెమిటెన్సెస్" జమకు పైన పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఖాతాకు జమచేసి, చలాను రిజిస్ట్రేషన్ అయిన ధృవ పత్రములు సవలలో కూడా పంపవలయును. క్రాసుచేసిన డిమాండు డ్రాఫ్టులు పై సుదహరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి పేరు జమకట్టి జతపరిచినవూ అమోదింపబడును. డిమాండు డ్రాఫ్టులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి హెడ్ క్వార్టర్సులో కాక ఇతర బ్యాంకులలో కట్టిన మొదల కలక్షన్ చార్జీలకు అదనముగా రూ॥ 2/- (రెండు రూపాయలు) కట్టవలయును. టెండరు పత్రముల కొరకు ది. 22-12.76 న చేరిన పరిశీలనీయ దరఖాస్తులకు, ఆ దరఖాస్తు దారులకు ది.29-12.76 నుండి 31-12.76 వరకు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో ఇవ్వగలరు. టెండరు పత్రముల పోస్టులో పొందగోరువారు, వారి అప్లికేషన్‌తో పాటు 25x40 సెం. మీ. సైజు భారీ కవరుపై సరిపడు స్టాంపులు అంటించి చిరునామా వ్రాసి జతపరచినవూ పంపబడును. పోస్టులో పంపిన టెండరు పత్రములు ఏ కారణము చేతనైనను, చేరకపోయినను ఆలస్యమయినను, సూపరింటెండింగు ఇంజనీరువారికి ఎట్టి బాధ్యతా లేదు. సూపరింటెండింగు ఇంజనీరువారు ఏ టెండరునైనను, ఏ కారణం పుదహరింపకనే తిరస్కరించు అధికారము పొందియున్నారు.

ఎట్టి పరిస్థితులలోనూ టెండరు పత్రముల కొరకు జమచేసిన సొమ్ము వాపసు చేయబడదు.

(సం.) టి. కృష్ణ మూర్తి,
సూపరింటెండింగు ఇంజనీరు, (సి. డబ్ల్యు. డి.)
రహదారులు మరియు భవనముల శాఖ,
విశాఖపట్టణము - 13.

DIPR/1983/76.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము, నెల్లూరు సర్కిలు, నెల్లూరు,

టెలిఫోన్ నెంబరు 1085

చిట్ టెండరు నోటీసు నెంబరు 22/76-77 తేది 18-11-76

నీలు వేసిన టెండర్లు లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదారులు మరియు భవనముల శాఖ, నెల్లూరు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే ఈ క్రింద ఉదహరించబడిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిస్టరు అయిన కంట్రాక్టర్ల నుండి తేది 21-12-76 మధ్యాహ్నము 3 గంటల వరకు (బి. యస్. టి.) నెల్లూరులో వారి కార్యాలయము వద్ద తీసికొన బడును. టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 3-30 గంటలకు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే గాని, వారి ద్వారా అధికారము పొందిన వారిచే గాని తెరువబడును. అలస్యముగా చేసిన టెండర్లు పరిగణింపబడవు.

టెండరు షెడ్యూలు కోరువారు తాము నిపిలు పనులకు సరియగు క్లాసులో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ప్రజా పనుల శాఖలో రిజిస్టరు అయినట్లు దాఖలా చూపవలయును.

క్రమ సంఖ్య	పని యొక్క పేరు	ప్రథమ ధరావత్తు సొమ్ము: చలానా లేక బ్యాంకుడ్రాఫ్టు టెండరుతో	ప్రథమ ధరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ అగ్రిమెంటు వ్రాయు సమయమున	ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు కట్టవలసినది	టెండరు షెడ్యూలు అరీదు	పని పూర్తి కాలపరిమితి	టెండరు షెడ్యూలు కొనుటకు అర్హులైన కంట్రాక్టర్లు
1	2	3	4	5	6	7	8
1.	టంగుటూరు - పొదిలిరోడ్డు కి. మీ. 12-00 నుండి 24-00 వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట	రూ. 4500-00	రూ. 300 000	ఒంగోలు	రూ. 72.10	9 నెలలు	I నుండి III
2.	ఖుచ్చిపాడు రిరోడ్డు కి. మీ. 6-00 నుండి 12. 20 వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట.	3000-00	2000.00	నెల్లూరు	72-10	డిటో	I నుండి III
3.	ఇందుకూరుపేట - టూర్పురోడ్డు కి. మీ 6.00 నుండి 9.12 వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట	3000.00	2000-00	నెల్లూరు	72-10	డిటో	I నుండి III
4.	ఆదూరుపల్లి-సెంబకోటపురోడ్డు కి. మీ. 22.00 నుండి 27.00 వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట.	3000 00	2000.00	నెల్లూరు	72-10	డిటో	I నుండి III

టెండరు షెడ్యూలు కోరువారు షెడ్యూలు కొరకు సూపరింటెండింగు ఇంజనీరు, రహదారులు, మరియు భవనములు నెల్లూరు సర్కిలు వారికి 10-12-76 తేదీ సాయంత్రము 5 గంటలలోగా దరఖాస్తులు పంపవలయును. పరిశీలనలోకి టెండరు షెడ్యూలు ఖరీదు అదర్ రెమిటెన్సెస్ జమలో సూచించిన విధముగా ఆ పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదారులు మరియు భవనముల డివిజన్ వారి ఖాతాకు "882 పి. డబ్ల్యు 111 అదర్ రెమిటెన్సెస్" జమకట్టి ఏ గవర్నమెంటు ట్రజరీలో నైన జమ చేసిన చలానా జత చేసి పంపవలయును. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పద్ధతులలోను వాపసు యివ్వబడదు.

పైన ఉదహరించిన ప్రకారము ప్రథమ ధరావత్తు సొమ్ము సదరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదారులు మరియు భవనములు, డివిజన్ వారి ఖాతాకి "843 సివిల్ డిపాజిట్సు - 1 రెవిన్యూ డిపాజిట్సు" పద్దు చెల్లించిన చలానాలు సదరు టెండరులో జత పరచవలయును. అట్లు ప్రథమ ధరావత్తు సొమ్ము చెల్లించిన చలానాలు జతపరచబడని టెండర్లు పరిగణింపబడవు. బ్యాంకు గ్యారంటీ దాఖలా జత పరచలేని పరిస్థితులలో ఆ మొత్తము కూడా చలానాగా కట్టి టెండరులో జత పరచవలయును. ఆదాయపు పన్ను శాఖ వారి పన్ను పరిగణింపచేయుటకు పూర్తి పన్ను చెల్లించిన దాఖలా సర్టిఫికెటును టెండరులో జత పరచవలయును. ప్రథమ ధరావత్తు సొమ్ము రూ. 10,000/- మించిన మొత్తమునకు చలానా బ్యాంకు గ్యారంటీ యిచ్చుటకు అనుమతింపబడినది.

టెండరు షెడ్యూలు తేదీ 15-12-76 నుండి 17-12-76 వరకు పైన ఉదహరించిన పనులకు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము నుండి అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము వద్దకు వచ్చి స్వయముగా తీసుకొనవలయును.

పనుల సూపరింటెండింగు ఇంజనీరు ఏ టెండరునైనా లేదా మొత్తము టెండర్లనైనను ఏ కారణము తెలుపకుండా తిరస్కరించు అధికారము కలిగి యున్నారు.

జి. ఆల్‌బర్ట్,
సూపరింటెండింగు ఇంజనీరు,
ప్రజాపనులు, రహదార్లు మరియు భవనముల శాఖ,
నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

DIPR 1985/75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటి పారుదల మరియు విద్యుత్ శాఖ, నీటి పారుదల సర్కిలు,
భవకోశ్వరం.

టెండరు నోటీసు

ఈ దిగువ సుదహరించిన పనులకు నీలు వేసిన టెండర్లు ప్రజా పనుల విభాగంలో 1, 2 మరియు 3 వ తరగతులలో జి. ఓ. నెం. 1077 తేది 10—7—67 ప్రకారము రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్లు నుండి మరియు ప్రసిద్ధ చెందిన సంస్థల నుండి (రెప్యూటెడ్ వర్క్సు) సూపరింటెండింగు ఇంజనీరు, భవనేశ్వరము వారిచే వారి కార్యాలయమునందు 23—12—76 తేదీ. సాయంకాలము 3 గంటల వరకు తీసుకొనబడి అదే రోజున 3.30 గంటలకు కంట్రాక్టర్ల లేక వారిచే నియమింపబడిన ఏజంట్లు సమక్షమున తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు నమూనా నెం.	ధరావత్తు సొమ్ము: టెండరుతో పాటు డిమాండు డ్రాఫ్టు	ధరావత్తు సొమ్ము: అగ్రిమెంటు సమయమున బ్యాంకు గ్యారంటీ	పని పూర్తి కాలపరిమితి	టెండరు షెడ్యూలు అరీదు	టెండరు షెడ్యూలు కొనుటకు అర్హులైన కంట్రాక్టర్లు
1.	సామర్లకోట కాల్వ కి. మీ. 6.64 నుండి 9 25వరకు రిపేరు చేయుట	ఎస్.ఎస్.	4500	3000	21.00	16-12-76 నుండి 18.12-76 వరకు	14-12.76	టెండర్లు
2.	డిటో	కి. మీ. 9.25 నుండి కి. మీ. 12.27 వరకు రిపేరు చేయుట	డిటో	4300	2850	డిటో	డిటో	డిటో
3.	డిటో	కి. మీ. 12.27 నుండి కి. మీ. 15.72 వరకు రిపేరు చేయుట	డిటో	4000	2650	డిటో	డిటో	డిటో
4.	డిటో	కి. మీ. 15.72 నుండి కి. మీ. 20.26 వరకు రిపేరు చేయుట	డిటో	5650	3750	డిటో	డిటో	డిటో
5.	డిటో	కి. మీ. 20.26 నుండి కి. మీ. 22.93 వరకు రిపేరు చేయుట	డిటో	2800	1850	డిటో	డిటో	డిటో
6.	డిటో	కి. మీ. 22 93 నుండి కి. మీ. 26.75 వరకు రిపేరు చేయుట	డిటో	4200	2800	డిటో	డిటో	డిటో
7.	డిటో	కి. మీ. 26.75 నుండి కి. మీ. 30.60 వరకు రిపేరు చేయుట	డిటో	3900	2600	డిటో	డిటో	డిటో
8.	డిటో	కి. మీ. 30.60 నుండి కి. మీ. 34.20 వరకు రిపేరు చేయుట.	డిటో	3450	2300	డిటో	డిటో	డిటో
9.	డిటో	కి. మీ. 34.20 నుండి కి. మీ. 38.21 వరకు రిపేరు చేయుట	డిటో	3700	2450	డిటో	డిటో	డిటో
10.	డిటో	కి. మీ. 38 24 నుండి కి. మీ. 43.88 వరకు రిపేరు చేయుట	డిటో	6150	4100	డిటో	డిటో	డిటో
11.	డిటో	కి. మీ. 43 88 నుండి కి. మీ. 49 00 వరకు రిపేరు చేయుట	డిటో	5850	3900	డిటో	డిటో	డిటో
12.	వాకినేరు కాల్వ కి.మీ. 6.64 నుండి కి. మీ. 15.28 వరకు రిపేరు చేయుట	డిటో	5700	3800	డిటో	డిటో	డిటో	డిటో
13	డిటో	కి. మీ. 15 28 నుండి కి. మీ. 20.50 వరకు రిపేరు చేయుట	డిటో	3100	2050	డిటో	డిటో	డిటో
14.	డిటో	కి. మీ. 20.50 నుండి కి. మీ. 25.95 వరకు రిపేరు చేయుట	డిటో	2550	1700	డిటో	డిటో	డిటో
15.	పుంతపేటకాల్వ కి.మీ 10.10నుండి కి. మీ. 18.5 వరకు రిపేరు చేయుట	డిటో	3450	2300	డిటో	డిటో	డిటో	డిటో

8. టెండరు పత్రములు పైన పుదహరించిన కాలములో కార్యాలయము పని చేయు సమయములో సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

4. టెండరు పత్రములు కొరకు సిన్నవారు పైన పుదహరించిన పైకమును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గోదావరి తక్కెళ్ళ డివిజను వారి పేరు గవర్నమెంటు ట్రజరీలో "882 క్యాష్ రెమిటెన్సు" ఖాతాకు జమకట్టించినగాని లేక గోదావరి హెడ్ వర్క్సు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు భవనేశ్వరము వారి ఆఫీసులో నగదు రూపములో సొమ్ము చెల్లించి సదరు సొమ్ము దాఖలు ట్రజరి చలానాగాని హెడ్ వర్క్సు డివిజను రసీదుగాని టెండరు పారమల కొరకు సూపరింటెండింగు ఇంజనీరు వారికి పంపించే దరఖాస్తులో జత పరచవలెను. సదరు చెల్లించిన పైకము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

5. టెండరు ఫారములు స్వీకరించినవారు పైన పుదహరించిన పైకమును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గోదావరి తక్కెళ్ళ డివిజను వారి పేరు గవర్నమెంటు ట్రజరీలో "882 క్యాష్ రెమిటెన్సు" ఖాతాకు జమకట్టించినగాని లేక వారిచే నియమింపబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు భవనేశ్వరము వారి ఆఫీసులో నగదు రూపములో సొమ్ము చెల్లించి సదరు సొమ్ము దాఖలు ట్రజరి చలానాగాని హెడ్ వర్క్సు డివిజను రసీదుగాని టెండరు పారమల కొరకు సూపరింటెండింగు ఇంజనీరు వారికి పంపించే దరఖాస్తులో జత పరచవలెను. సదరు చెల్లించిన పైకము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

6 టెండరు ఫారములు స్వీకరించిన కాలములో కార్యాలయము పని చేయు సమయములో సొమ్ము చెల్లించి సదరు సొమ్ము దాఖలు ట్రజరి చలానాగాని హెడ్ వర్క్సు డివిజను రసీదుగాని టెండరు పారమల కొరకు సూపరింటెండింగు ఇంజనీరు వారికి పంపించే దరఖాస్తులో జత పరచవలెను. సదరు చెల్లించిన పైకము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

7. 6, 8 వ క్లాజు మరియు లోపలని మరియు ప్రథమ ధరావత్తు సొమ్ము దాఖలు లేకుండ జతపరచబడని టెండర్లు నిరాకరించబడును.

8 సూపరింటెండింగు ఇంజనీరు ఇరిగేషన్ సర్కిలు, భవనేశ్వరము వారికి ప్రత్యేకమైన టెండరు లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు హక్కు కలదు.

9. పని నిమిత్తముగా కట్టవలసిన ధరావత్తు సొమ్ము పని ఎస్టిమేటు మొత్తము పై 1½% డిమాండు డ్రాఫ్టు రూపమున గోదావరి తక్కెళ్ళ డివిజన్ ఎ

'పచ్చికరువు'తో కొట్టుమిట్టాడుతున్న మనధాన్యాగారం గోదావరిడెల్టా

మొలలోతునీటిలో మొలకెత్తుతున్న పంటపొలాలు: గుండెలు చెరువయే జలప్రళయ విధ్వంసబీభత్సం

విజయవాడ, డిశంబరు 1

ఆంధ్రప్రదేశ్‌కు ధాన్యాగారంగా ఖ్యాతి చెందిన పశ్చిమ. తూర్పు గోదావరి జిల్లాలలో ఖరీఫ్ వరిపంటను చేతికందే తరుణంలో వరుసగా మూడు తుపానులు దెబ్బ మీదదెబ్బ తీసాయి.

చెరకు, అరటి తదితర వాణిజ్య పంటలు నేలపాలయ్యాయి ఈ దుర్భర పరిస్థితిలో శిస్తు రెమిషన్, అన్నిరకాల రుణాల వసూలు వాయిదా, రెండవ పంటకు పెట్టుబడి సమకూర్చి రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా రైతాంగం, ప్రజాసంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాయి.

వివిధప్రాంతాలనుండి మా విలేకరులు పంపినసమాచారం యిలావుంది : సం॥)



పెనుగొండ సక్కలి కాల్వ పొంగి కోసిన పసలు కొట్టుకపోతున్న దృశ్యం

విపరీతంగానష్టపడినతోటలుపంటలు

తక్షణ సహాయకచర్యలకై పశ్చిమగోదావరిజిల్లా రైతుసంఘ కార్యవర్గం విజ్ఞప్తి

పశ్చిమ గోదావరిజిల్లాలో సెప్టెంబర్4, 5 తేదీలలో వచ్చిన గాలివానవల్ల అరటి లోటులు మొత్తంగా ధ్వంసమయ్యాయి.

చెరకుతోటలు పడిపోయాయి. నష్టంవచ్చిన కోట్ల రూపాయలలో ఉంటుంది.

వరి ధాన్యం కొంత రాలిపోయింది. మిగిలిందంతా నేల కొరిగిపోయింది మెట్ట ప్రాంతాలలో నాటు పొగాకు. వర్జీనియా పొగాకు, మిర్చి తోటలు పూర్తిగా పోయాయి. రైతులు తిరిగి ఈ లోటలన్నిటిని నాటు చేయవలసివచ్చింది

ఎడి రోజులు ఎండలుమండే వాతావరణం బాగుండడంలో జిల్లా అంతటా రైతులు పెద్ద ఎత్తున కోతలు ప్రారంభించారు. కాని, మూడోవంతు చేను పసలమీద పుండగానే 17 వ తేదీన తిరిగి గాలివాన ప్రారంభమై 17, 18 తేదీలలో భారీ వర్షాలు కురిశాయి. 21 వ తేదీ వరకు వర్షాలు జిల్లాలో అక్కడక్కడా పడుతూనే వున్నాయి. దీంతో మెట్ట, మాగాణి అంతా జిల్లా అంతటా రైతాంగాన్ని కృంగదీసేలా దెబ్బతిని పోయాయి. పల్లపు ప్రాంతాలన్నీ జలమయ మైపోయాయి. ఎనిలమీదవున్న వరిగడ్డి కుళ్ళిపోయి దుర్గంధ కంపుకొడుతున్నది. అష్టకష్టాలుపడి రైతు పసలను రోడ్డుకు తెచ్చి కష్టంమీద మూసాలు చేస్తున్నాడు. దగ్గరలో రోడ్డుగాని పెద్ద దిమ్మలుగాని అనేక ప్రాంతాలలోని పసలు, గడ్డి కుళ్ళిపోయి దాన్యం మొక్కలు వచ్చినవి.

కోయని చేలు బోదెలో నేలకు అంటుపోయి కొట్టికి పోతున్నాయి. కొల్లేరు ప్రాంతంలోవున్న భూములలో కోయకుండా వున్న చేలలో ధాన్యాన్ని గొరకలు (ఒక రకం చేసలు) వరిజలు లాంటి పక్షులు తినేస్తున్నాయి. ఎలా విధంగా అధిక కూలి డబ్బు యిచ్చి ధాన్యము పసూలు చేద్దామన్నా మామూలుగా అయ్యే కూలికంటే నీటిలో పసలు ఒడ్డుకు తెచ్చి మూసాలు చేయటానికి నాలుగింతలు కూలీలు కావలసి వస్తుంది. కొందరుచేలు కూలీలకు చెరకం మూసాలు నిస్తున్నారు. మరికొందరు కోయకుండా దాచుల కిచ్చేయాలని చూస్తున్నారు. ఈ పరిస్థితిలో వర్షములు మరూరి బస్తాకు. 62 నుండి 72 వరకు కొన్నారు.

ఇక మెట్ట ప్రాంతాలలో మిర్చి, పొగాకు లోటలు రెండవసారి కూడా నష్టం వచ్చింది. ఈ లోటలను వేసిన వేలుతనగ నిండి పశువుల ఎరువు వర్షాలకు కొట్టుకుపోయింది. తిరిగి వెంటనే కొలకోటానికి లోటలను వేసే రసాయన ఎరువులు అందుబాటులో లేవు. చెరకు, అరటి, పొగాకు మూరగాయల లోటలన్నీ కలసి యీ సంవత్సరంలోనే రు. 100 కోట్ల నష్టం వుండేస్థితి వుంది. జిల్లాలో సగటున 8 బస్తాలకంటే మించదు.

1976 రెండవ పంట (దాళ్వా) పెట్టుబడి గుదైపోగా, ఈ సంవత్సరం మొదట రైతులు రెండు పంటల విపరీత నష్టాలలో కష్టాలపడుతున్నందున తక్షణ మే సహాయక చర్యలు ప్రారంభించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ వచ్చిన గోదావరి జిల్లా రైతు సంఘ కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

జిల్లా సంఘ కార్యాలయంలో యీ నెల 22 న సంఘ అధ్యక్షులు శ్రీ సంకు అప్పారావు అధ్యక్షతన సమావేశమై యీ కార్యవర్గం జిల్లాలో వర్షస్థితి సంబంధించి సమీక్షించి ప్రభుత్వ సహాయక చర్యలకై విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వం ఎఫ్. సి. ఐ. ద్వారా ధాన్యాన్నంతా ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు కొనేలా, ఎకరం 10 బస్తాలలోపు వండిన రైతులందరికి శిస్తు రెమిషన్ యివ్వాలని, తక్కావీ రుణాల వసూలు వాయిదా వేయాలని, అరటి పుగాకు, మిర్చి, మూరగాయల లోటలకు ఎకరానికి 3 బస్తాల ఎమ్మెనియా, 2 బస్తాల సి. ఎ. ఎన్. వెంటనే సప్లయి చేయాలని, షెడ్యూల్ బ్యాంకులు, సహకార సొసైటీలనుండిప్రభుత్వం నేరుగా రైతులకు విరివిగా అప్పులిప్పించాలని, తీర్మానంలో కోరారు.

పెద్దాపురం తాలూకాలో నోటిదాకా వచ్చిన పంట నీటిపాలు

పెద్దాపురం తాలూకాలో కోసిన పసలు నీటిముంపోయి. కోతకు వచ్చిన చేలు, నోటిదాకా వచ్చిన పంట గింగపాలై రైతులు గిగ్గిలాడి పడిపోతున్నారు.

అంతకుముందు కురిసిన వర్షాలకోసం రైతులు కోలుకోలేక సతమతమవుతున్న సమయంలో తిరిగి ఈ నెల 15 వ తేదీ నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల పంటల పూర్తిగా దెబ్బతిని పొలాల్లో నిలిచిన నీళ్ళలో తేలియాడుతున్న పసలు చూస్తూ రైతులు దిగాలుపడిపోతున్నారు.

తపేశ్వరపురంలో

తూర్పుగోదావరిజిల్లా అలమూరు తాలూకా కపిలేశ్వరపురంలో ఇటీవలతుపాన్ వల్లకురిసిన భారీవర్షాల పరిణామంగా అనేక చేటల్లో నీరు నిలిచిపోయి ప్రజా ఆరోగ్యానికి భంగకరంగా తయారైంది. ఈ విషయమై వి. డి. ఓ.కు, కలెక్టరుకు తెలియజేయడంజరిగింది దైవ్రైనేజి వెడల్పు చేయడం మరీ-ఇతరకార్యక్రమాలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు ఇంపు కారిపోయినవారికి తగిన సహాయానికై కూడా విజ్ఞప్తి చేశారు

కాజగ్రామంలో

కృష్ణాజిల్లా నందిగామతాలూకాలోని కాజ గ్రామంలో తుపానువల్ల కురిసిన భారీ వర్షాలమూలంగా పరిసరాలలోనీరు చెరువులు లోతట్టు ప్రదేశాలు నిండి పొలాలు పూర్తిగా నిలిచివుంది. పశువులు ఎండుగడ్డి దొరకక తిన్నది. అక్కడక్కడా చేలకి దక్కేటట్లు లేవు.

వరుగ్రాసానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నది. ఈ సందర్భంగా ప్రభుత్వం తగు సహాయక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

వేలాది ఎకరాల పంటపోగా గడ్డికూడాలేని భీమవరం తాలూకా

భీమవరం తాలూకా లోనరిగూడెంపాడు, పాండాడ, కల్వపూడి, ఎండగండి తదితర గ్రామాలలో ఇటీవల సంభవించిన వరుసతుపానువల్ల రెండు దఫాలు సంభవించిన భారీవర్షాలవల్ల చేలాది ఎకరాలలో పంట చేతికందేటి దిక్కుకుండాపోయి పశువులు గ్రాసం లేకుండా కూడా మళ్ళిపోయింది.

వందలాది యింట్లు నేలమట్టమయ్యాయి. యింతనష్టం ఎప్పుడూ సంభవించలేదని అభిజ్ఞుల అంచనా.

పల్లపు ప్రాంతాలయిన దొంగపండి, నాగిడిపాలెం, తోకతిప్ప, నాగేంద్రపురం చెయ్యాలితిప్ప, పూసలమూరు, గర్రితిప్ప, రెడ్డివెదువు, గొల్లవానితిప్ప, దిర్రుపుర్రు, ఎలమదుర్రు, విస్సాకోడేరు, పెదకాపవరం, అకివీడు, దావాయిపాలెం, పాలకోడేరు, ఎండగండి, నౌదూరు, కొణితివాడ, వీరవాసరం, దేవతపూడి, అన్నవరం, విస్సాకోడేరు తదితర గ్రామాలలో పూర్తిగా పంట పొలాలు జలమయమయ్యాయి.

పంటపొలాల్లో నారులు తిరుగుతున్నాయి కోసిన పసలన్నీ కుళ్ళిపోయి గింజలు రాలిపోయినవి. మిగిలినవి మొలకలెత్తినవి, కోసినవిపైటపు తేమలంటే కుళ్ళిపోయినందున యికరానికి 150 లిచ్చిన పసపైటు పడుతలేదు. మొత్తంగా నష్టం 80 శాతం ఉంటుంది.

తమవున్న అప్పులు వాయిదా చేయాలని, ఆర్థికంగా నష్టపోయిన వారికి ప్రభుత్వం వెంటనే రుణాలు మంజూరుచేసి, తిరిగి సాగు చేసుకొనుటకు అవకాశం కల్పించాలని రైతాంగం కోరుతున్నది.

తణుకు, నర్సాపురం తాలూకాల దైన్యస్థితి

ఎళ్ళపు గోదావరిజిల్లా, అందు నర్సాపురం తాలూకాల్లో నక్కం కాలువ పొంగి, కాలువ కిరువైపులగల చేలన్నీ జలమయమై పసలు కోసివుంచినవి కొట్టుకొనిపోయాయి.

ఇటీవలకురిసినభారీవర్షాలవల్లమున్నెన్నడు లేనంతగా 95% కోసిన చేలలో యీ తాలూకాల్లో గ్రామాలకు అపారనష్టం కల్గింది. కొట్టుకొనిపోయిన పసలుపోగా మిగిలిన పసలు పొడగట్లమీదపడి చేరవేయడానికి మొలలోతు నీరుండి చేరవేయుటకు వీలేక బస్తాలు భరించవలసి వస్తున్నదని దాకవాలేని చేలకు, జనములు, మిమ్ములు, పెసలు తల్లినవి పూర్తిగా నష్టమైనవని, ముందు వర్షాలకు కొన్ని, మరల కురిసిన వర్షాలకు కొన్ని రెండు దఫాలు విత్తనాలు నష్టమైనవని రైతులు అన్నారు.

ఏ రహదారిమీద చూసినా కుళ్ళినగడ్డి పోగులు, తడిసి పాడైనధాన్యం కనపడుతూవున్న గింజలు అయితే ఒప్పిడి చేసుకొనే ప్రయత్నంలో రైతాంగం పసలు వ్రావం చేయడం మొదలెట్టారు. మార్టేరులో 400 ఎకరములు, నెగ్గిపూడి 300 ఎకరములు, విల్లూరు 1100 ఎకరములు, భర్దేశ్వరం ముదునూరాల్వల్లగత్సపరం. కంచం, పెనుగొంత, ఆపంటదేవ, బొనపల్లం, సడిపూడ వల్లజ ప్రాంతాల చేలు జలమయమై సముద్రంలా కనపడుతున్నవి. ఇంకా నీరు రియ ఆగక వారం రోజులైనా పడుతుందని రైతులు అంటున్నారు.

ఈ పరిస్థితులో రైతులను ఆదుకోడానికి, రెండవ పంటకు, పత్తరాల ధాన్యం ఎరువులు అత్యధికం సప్లయిచేయాలని ఉప కలెక్టరు గారిక తనసమస్యలను రైతు సంఘం [illegible] అడ్‌హాక్ కాంగ్రెస్ కార్యదర్శి [illegible] వెంకటరెడ్డి, డాక్టరు వి. [illegible] మరియు [illegible] యిచ్చారు.



కావలిలో కూలిపోయిన సాంఘిక సంక్షేమ హాస్టల్

వరదకుగురికాని గ్రామమంటూలేనిఏలూరుతాలూకా

కృష్ణా. గోదావరి కాల్వలచుట్టివరి తాలూకా అయిన ఏలూరు తాలూకాలో 43 డెల్టా గ్రామాలు. అందులో 15 కొల్లేరు గ్రామాలు, 20 కొల్లేరు డెల్టా గ్రామాలలో పాటు మొత్తం 144 రెవిన్యూ గ్రామాలలో గతనెల 25, 26 తేదీలలో వచ్చిన తుపానుల ల్లో రామిలేదు, తమ్మిలేదు, పుల్లివాగు, మొండికోడు, గుండేరు, గుర్రాలవాగు పగైరా చిన్న, పెద్ద అన్ని వాగులు ఉధృతంగా వచ్చి తాలూకాలో వరదకు గురిగాని గ్రామంటూ లేకుండా పోయింది.

ఈ గ్రామాల్లో 20 శాతం భూమిలో పసలు చేశారు. 40 శాతం పనిమీద వుంది. 35 శాతం నిలవుమీద వుంది. పెదపాడు, పాతముప్పర్రు, మామిడి, పోణంగి, కొల్లేరు గ్రామాలు, కొల్లేరు బెల్టు గ్రామాలు, కొవ్వలి, పోతునూరు, చిందులూరు, గుండుగొలను, భీమడోలు పల్లిపాడు, పూళ్ళ పగైరా అనేకగ్రామాల్లో పసలు కొట్టుకొని పోవడం, నిలవులు మునిగి పోవడం, హంపుతిగాపోసినపువ్వుల గుంటలునిండి తడిసి పోవడం హృదయ విదారకంగా వుంది. గతిలేకుండా పనికొచ్చే స్థితిలో లేదు. నిలవులుకోస్తే రెల్లి అవకమితంగా కరిగిపోతుంది 60 నుండి 80 శాతందాకా వంట నష్టం కనిపిస్తుంది.

కొల్లేరు.... కొల్లేరే....

ఇక కొల్లేరు గ్రామాలకు సంబంధించి పంట పూర్తిగానే పోయింది. చేపలు పట్టుకొని జీవించే ప్రజలు సరంతామా అంతా కొట్టుకొని పోయింది.

కొల్లేరు తీర గ్రామాలకు కొల్లేరు పోటు తగిలి పల్లపు ప్రాంతాలన్నీ మునిగిపోయాయి. పాతవర్రు, జయపురము, కోంద్రుపాడు అనేకచోట్ల యిళ్ళలోకి నీరు చొచ్చి గోడలునడిపోయి యిళ్ళు ఖాళీచేస్తున్నారు.

కనుక పరిస్థితులను పరిశీలించుటకు గ్రామాలలో పర్యటిస్తున్న రెవిన్యూ అధికారులు రైతాంగాన్ని స్వయంగా కలుసుకొని పరిస్థితులను అంచనా వేయాలని ధాన్యం లెవీ, శిస్తు రెమిషన్, రద్దు, అప్పులవసూళ్ళు వాయిదా వేయడంతో పాటు, అన్నివిధాల సహాయక చర్యలకై రైతాంగాన్ని ఆదుకోవాలని ఏలూరు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పులవర్తి విజయసారథి, రైతుసంఘ అధ్యక్షులు శ్రీ ఈడ్పుగంటి వెంకట్రామయ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఫామిన్ కోడ్ రూల్సును పాటిస్తూ 10 బస్తాల అంచనా వరకు పెస్సులో సహా రెమిషన్ యివ్వాలని, డ్రైనేజి పెస్సు, ట్యారేజి కంట్రిబ్యూషన్‌ను యీ సంవత్సరానికి సస్పెండ్ చేయాలని, తక్కావీ రుణాలు షెడ్యూల్ బ్యాంకులనుండి, సహకార బ్యాంకులనుండి యిచ్చిన అప్పులు వాయిదావేసి, తత్పాత సాగుకు విరివిగా అప్పులిప్పించాలని, నీటినిపూర్తిగా సప్లయి చేస్తూ, దాన్యా సాగుకు తగిన ఏర్పాట్లు చేయాలని, ఎరువులు పూర్తిగా సప్లయి చేయాలని, దరలను వెంటనే అదుపులో పెట్టాలని, కృష్ణా, గోదావరి కాల్వలు మరమత్తు చేయించాలని, వ్యవసాయ కార్మికులు సాగుచేసిన బండర్లపై ఎవిక్షన్ ఉత్తర్వులు రద్దుచేసి, పంట తీసుకొనుటకు అవకాశం కల్పించాలని వారు కోరారు.

ఒక్క డెందులూరులో 6 వేల ఎకరాలు పూర్తిగా మునక

ఏలూరు తాలూకాలోని ఒక్క డెందులూరులో 7 వేల ఎకరాల సాగుభూమిలో 6 వేల ఎకరాలు పూర్తిగా నీట మునిగాయి. 3 వేల ఎకరాలు పనమీద వుంది. 1500 ఎకరాలు నిలవుమీద వుంది. మరో 1500 ఎకరాలు దున్నలు చేశారు.

మొత్తం నష్టం రు. 50 లక్షలు దాకా వుంటుంది.

ఈ గ్రామ పంచాయితీలో 250 యిళ్ల నీట మునిగినందున ఖాళీ చేశారు.

ఈ గ్రామంలో పందరంవారివీధి, చిన మాలపల్లి, పెదమాలపల్లి, అలుగులగూడెం దొమ్మరివీధి, అప్పారావుపాలెం, సత్యనారాయణపురంలలో మొలలోతు నీరుంది.

వెంటనే అన్నిరకాల అప్పుల వసూళ్ళు వాయిదా వేయాలని, తిరిగి వ్యవసాయ కార్మికులకు అప్పులు ఇప్పించాలని తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ సంపెంగ కృష్ణారావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

కొప్పులి గ్రామంలో

ఏలూరు తాలూకా కొప్పులి గ్రామంలో 6000 ఎకరాలు వరిసాగు కాబడింది. ఈ నెల 25, 26 తేదీలలో వచ్చిన తుపానువల్ల రైతాంగానికి అపారమయిన నష్టం సంభవించింది. 1500 ఎకరాలలో మాత్రమే నష్టపులు వేయడం జరిగింది. 2500 ఎకరాలుకోని పనమీద వున్నది. పనంతా నీటిలో కొట్టుకొనిపోయింది. 2000 ఎకరాలు నిలవు. అనగా కోయవలసి వున్నది. రెల్లు అపారంగాపెరిగిపోయిస్థితిలోవున్నది వాగులు సరిగా త్రవ్వనందువల్ల నీరు పరిగ్రామంకి దిగుబడిలేదు. అనేక వాగులు ఏళ్ల కొద్దీలోకి ప్రవహించుటవల్ల కొల్లేరు ఎదురుపోటు వచ్చి నీరు తగ్గుటలేదు. నువ్వులు మొదలు తడిసిపోయినవి.

ఈ గ్రామం ప్రక్కనేవున్న మొండికోడురిపేరు నిమిత్తం రు. 18 లక్షలు ఎస్టిమేటువేసి యున్నారు. కాని యింతవరకు మంజూరు కాలేదు. వెంటనే మంజూరుచేసి మొండికోడు త్రింద అంటా రిపేరు చేయాలని, లక్షలు వాయిదావేస్తూ లెవీ రద్దు చేస్తూ పూర్తి రెమిషన్ యివ్వాలని రైతులు కోరుచున్నారు.

పెద్దాపురం తాలూకా ముక్కొల్లు గ్రామ చావిడిలోని దేవాలయం వరద నీటిలో చిక్కుకున్న దృశ్యం

దేవుడికి సైతం తప్పని పరిస్థితి....

పెద్దాపురం తాలూకా బూరుగుపూడి రహదారిపై ప్రవహిస్తున్న వరద నీరు

తిరిగి నాటేందుకు నారైనాలేని కొవ్వూరు తాలూకా రైతాంగం

ఇప్పటికి కొవ్వూరు తాలూకా మూడు తుపానుల తాకిడి తిన్నందున వర్జీనియా పొగాకు తోటలు మూడుసార్లు నాటువేయడం చేసినప్పటికీ నాశనమగుచే తిరిగి నాటుటకు నారుకూడా లేకుండా పోయింది. ఇది విధంగామిర్చితోటలుకూడ నాశనమయ్యాయి. గెలలు వేసిన అరటి తోటలు పూర్తిగా నేల మట్టమయ్యాయని, పరిచేలు రాళ్ళపడుగు అనే కొవ్వాడ కాలవ, ఎర్రకాలువ వరదల వల్ల చాలా గ్రామాలలో కోసిన పసలు కొట్టుకు పోవడము, కోయకుండా వున్న పరిచేళ్ళు వరదనీటిలో మునిగి కనపడకుండా వున్నవి. వాగుల్లు ఫ్లాడ్ ఫ్లాడ్‌గా పారుతూ ఏరియాలోవున్న చెరకు అంతా నేలమట్టమయిపోయి రెండువంతుల చేరకు చీడుపట్టడం జరుగుతుంది. కింగవరము, రావిమెట్ల, కంసాలిపాలెం, తాళ్ళపాలెం, చంద్రవరం గ్రామాలకూను, ఎర్రకాలువ, కొవ్వూరు కాలువల వరదనీటితో పొలాలేగాక గ్రామాలలోని యిండ్లుకూడా మునిగి వున్నాయి.

వరదనీటిపల్ల చంద్రవరం, బ్రిడ్జిగండి పడింది. చాగల్లు, నందమూరురోడ్డు, చాగల్లు పశివేదులరోడ్డు- చాగల్లు- పూర్కండపాడు రోడ్డు, పశివేదులు- చేములూరురోడ్డు గండ్లు పడ్డాయి. పెండ్యాల, కలవచర్ల, కొరుపల్లి, మునిపల్లె, జీడిగుంట, సమిగూడెం, పుసుపోత్తంపల్లి, గోపవరము, పద్దూరు, వంటపల్లి గ్రామాలలో కోసిన పరిపైరు అన్నీ రెండు అడుగుల నీటిపై తేలియాడుతున్నాయి. యీ గ్రామాలలోని వాణిజ్య పంటలన్నీ పూర్తిగా పాడయిపోయినవి.

కంపలపల్లి బ్రాహ్మణగూడెం, శింగనమువ్వపరం గ్రామాలలో వరిపైరులు, వర్జీనియా పొగాకు తోటలు నాశనమయ్యాయి. నిడదవోలు, ఎర్రగూడెంరోడ్డు గండ్లుపడి బస్సురవాణానిలిచిపోయినది. చిన్నాయగూడెం గోపాలపురం పగైరా గ్రామాలలో వర్జీనియా పొగాకు తోటలు ధ్వంసమయి రైతాంగానికి విపరీతమయిన నష్టంసంభవించినది. లక్కవరం, వంగెడిగూడెం, పేరంపేట పగైరా గ్రామాలు కూడా నీటిలో మునిగివున్నాయి.

కనుక ప్రభుత్వమువారు, జిల్లాపరిషత్తువారు పైన వివరించిన రోడ్లను తక్షణం రిపేరు చేయించగోరుతూ, ప్రభుత్వం వారిని కోరుచు తాలూరాసు, అనేక రకములయిన రెవిన్యూ, లెవీ మినహాయింపులుచేస్తూ నష్టపడిన గ్రామాలన్నిటికి సబ్సిడీ మరియు రుణశాకర్యములు, సత్వరం కల్పించి, సహాయ పడవలసిందిగాను, స్థానిక కాసన సభ్యుడయిన శ్రీ అళ్ళ హనుమంతరావు సమిత్రగూడెం డ్లాను కాంగ్రెసు ప్రసిడెంటు శ్రీ గద్దె రామ్మూర్తి, డ్లాకుయువజనకాంగ్రెస్ ప్రసిడెంటు శ్రీ చేపూరి సూర్యనారాయణరాజు, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చేపూరి బద్రిరాజు విజ్ఞప్తి చేశారు.



మిర్చి నారు కై దేశాటనకు బయలుదేరుతున్న బంగోలు రైతాంగం

వినుకొండ తాలూకా మెట్ట ప్రాంతాల్లో ఉరక లేసిన పైర్లు; వరికి తెగుళ్ళు

గుంటూరు జిల్లా వినుకొండ తాలూకాలో ఈ సంవత్సరం మొదటి 6 నెలలు వర్షాలు లేనందున, వినుకొండ, అయినవోలు, పెద్ద దూరు, ఈపూరు పిర్కాలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

మెట్ట పైరులయిన నల్ల, జొన్నపూర్తిగా దెబ్బ తిన్నవి. తర్వాత సెప్టెంబరు17 మొదలు 21 వరకు, తిరిగి 23 వ తేదీ మొదలు 26 వరకు తుపాను. అడిక వర్షాలవలన మెట్ట ప్రాంతాలలో ఉరకలేసిన పైర్లు దెబ్బ తిన్నాయి.

మాగాణి ప్రాంతమైన నాగార్జునసాగర్ ఏరియాలో వరికి దుంపతెగులుపడి 24గ్రామాలు ఆక్రమించింది. ముఖ్యంగా కనుమర్లపూడి, కాపర్లూపురం, కానంపూడి, రాయపాడు ప్రాంతాలలో దుంపతెగులు పట్టింది. గరికి వరి పంగి నీళ్ళలో పడిపోయి వుంది. అందువల్ల ఎకరానికి 7 బస్తాల ధాన్యం దిగుబడి రావటం కనకష్టమని రైతులు అందోళన చెందుచున్నారు.

పొగ మొక్కలకు గొంగళి పురుగు పట్టింది. వాణిజ్యపంటలైన ప్రత్తి, మిరపకు ఆకుపచ్చ తెగులు, నల్లమచ్చలు పట్టాయి. పూత, పిందె రాలిపోయి వాణిజ్య పంటలు పాడై పోయాయి. లోటలు ఉరకలేసినందున వేల ఎకరాలలో రైతులు నష్టపడ్డారు.

దియ్యం ధర 110 నుండి 190 రూపాయలకు పెరిగింది. వినుకొండలో కిలో దియ్యం 2. 0 పైసలు,గ్రామాలలో నూకలు కిలో రు 1.80 పైసలు అమ్ముచున్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే గ్రామ గ్రామాన చౌక డిపోలు తెరచి దియ్యం ధర పెరగకుండా చూడాలని ప్రజలు కోరుచున్నారు. రైతులకు, వ్యవసాయ కూలీలకు బ్యాంకుల ద్వారా అప్పులు మంజూరు చేయాలని రైతులు కోరుచున్నారు.

మంటాడలో ముఖ్యమంత్రికి మెమొరాండం

నవంబరు నెలలో వరుసగా మూడు తుపానుగా సంభవించిన తుపాన్ వల్ల కృష్ణాజిల్లాలోని పుయ్యూరు సమితిలోని మంటాడ, తాడంకి, గుడివాడ గ్రామాల్లో సంభవించిన నష్టాల పైన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఇటీవల విజయవాడ నుండి తల్లి పల్లి వెళుతున్న సందర్భంగా మార్గంలో అయనను మంటాడ వద్ద రైతులు మెమొరాండం సమర్పించారు.

మెమొరాండం సమర్పించిన వారిలో శ్రీయుతులు పులిబా రంగారావు, చేదుగ నారాయణరావు, కె.సూర్యనారాయణ రకిపాటి కృష్ణారావులున్నారు. ముఖ్యమంత్రి వెంట విద్యాపంత్రి శ్రీ పుచలి కృష్ణారావు, కొత్తా జిల్లాల అభివృద్ధి మండలి అధ్యక్షులు శ్రీమతి భవనం జయప్రద తదితరులు వున్నారు.

విజయనగరం లాలూకా రైతు సంఘం విజ్ఞప్తి

విజయనగరం తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని, పంటలు పోయిన రైతులకు రుణాలిప్పించాలని, గంట్యాడ వద్ద చెరువులను పంటనే మరమ్మత్తు చర్యలు చేపట్టాలని, పుక్కుగ్రామం అంగడిపేటలో, విజయనగరం తాలూకా రైతుసంఘ కార్యకర్తల సమావేశం విజ్ఞప్తి చేసింది. సమావేశానికి శ్రీ మొరపు అప్పారావు అధ్యక్షత వహించారు. రైతుసంఘ కార్యదర్శి శ్రీ ఎస్.నారాయణరావు రైతుసమస్యలను వివరించారు. శ్రీయుతులు జయంతి రామలక్ష్మణమూర్తి, సుంకర నారాయణప్పడు, ఎస్. నారాయణరావు, శ్రీఎం. అప్పారావులు ప్రసంగించారు.

దివి తాలూకాలో రెవిన్యూ మంత్రి శ్రీపి. నరసారెడ్డి, విద్యామంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావులు ఈ నెల 25 న పర్యటించి తుపాను వల్ల జరిగిన నష్టాలను తెలుసు కున్నారు. తల్లపల్లి, అవనిగడ్డలలో రైతులు తదితరులు మెమొరాండాలు యిచ్చారు. తొనసనష్టాలను శ్రీ కనుమూరి సోమేశ్వరరావు నష్టాల వివరాలను వారికితెలిపారు. మెమొరాండం ఇచ్చిన వారిలో శ్రీయుతులు ఈడ్పుగంటి సుబ్బారావు, కె. కె. పెదుమాళ్ళు తదితరులు వున్నారు.

సంతమూరు పట్టణ చేనేత కాంగ్రెస్ వినతి

భారీవర్షాల పరిణామంగా చేనేత పనివారు ఇంట్లు, పనిముట్లు పోయి నానా దారుణ పడుతున్నారు. తయారైన బట్టలు విడుదల గాక సహకార సంఘాలలో నిల్వవుండుట వలన పడవారు నానా ఇబ్బందులకు గురిరావలని వచ్చింది. ఈ పరిస్థితుల్లో తగినచర్యలు తీసుకోవాలని గుంటూరు పట్టణ చేనేత కాంగ్రెస్ వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు.

కడప జిల్లాలో

ఇటీవల తుపాన్ వల్ల కురిసిన భారీ వర్షాలు మూలంగా కడప జిల్లా లోని రాజంపేట పట్టణంలో 150 కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. మామూలు పాడ తనానికి అంతరాయం కలిగింది.

రాజంపేట తాలూకాలోని అనేక పెద్ద వెరువులన్నీ ఉధృతంగా పొంగి పొరలినట్లు సబ్ కలెక్టర్ బుటారి దానకి కృష్ణమూర్తి తెలిపారు. అనేక ప్రదేశాల్లో నీరు నిలిచి కమ్యూనికేషన్లు నిలిచిపోయా యన్నారు. కొన్ని చెరువులకు గండ్లు పడే విధంగా వున్నాయని కూడా తెలిపారు. నిరాశ్రయులైన వారు 6 కిలో మీటర్ల దూరానగల అన్నమాచార్య దేవాలయానికి వెళ్ళారు.

విలేకరులకు గమనిక

తుపాను బీభత్సానికి సంబంధించిన వార్తలు, ఫోటోలు, సహాయ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం సేకరించి తక్షణం పంపగోరాం.

—సంపాదకుడు.



సిగరాయి కొండవద్ద వరదవల్ల వాహనాల రవాణా నిలిచిపోయిన దృశ్యం

బంగ్లాదేశ్ ఆకస్మిక రాజకీయ పరిణామాలు

కొందకర్ అహ్మద్‌తో సహా 11 మంది రాజకీయ నాయకుల అరెస్టు

ఢాకా, నవంబరు 30

బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు కొందకర్ ముస్తక్ అహ్మద్, పార్లమెంటు మాజీ స్పీకర్ అబ్దుల్ మాలిక్ ఉకిల్‌లను మరో తొమ్మిదిమంది రాజకీయ నాయకులను నిన్న అరెస్టుచేసినట్లు నేటి సాయంత్రం అధికార వర్గాలు తెలియజేశాయి.

ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తున్నందువల్ల వారిని అరెస్టు చేయడం జరిగిందని వారిలో కొంతమందిపై అవినీతి ఆరోపణలు కూడా చేయబడ్డాయని అధికార వర్గాలు వెల్లడించాయి.

బంగ్లా పైన్యాధికారి, డిప్యూటీ ప్రధాన మార్షల్ అధికారి, మేజర్ జనరల్ జియావుర్ రహమాన్‌ను గతరాత్రి ఒక అధ్యక్షుని పుష్పత్వద్వారా చీఫ్ మార్షల్‌లా అధికారిగానియమించడానికి ముందు ఈ అరెస్టులు జరిగాయి.

అరెస్టు చేయబడిన రాజకీయ నాయకులలో కొందకర్ ముస్తాక్ అహ్మద్ నాయకత్వాన నూతనంగా స్థాపించిన డెమొక్రటిక్ లీగ్‌కు చెందిన నలుగురు, బంగ్లాదేశ్ అవామీలీగ్‌కు చెందిన ఆరుగురు: నేషనల్ అవామీపార్టీ (ముజఫర్ గ్రూప్)కి చెందిన శ్రీమతి మాతియా చౌదరి వున్నారు.

కొందకర్ అహ్మద్‌తోపాటు ఆయన డెమొక్రటిక్ లీగ్‌కు చెందిన మాజీమంత్రులు షా మొజిమ్ హుస్సేన్, కె. ఎం. ఒబాయిదుర్ రహమాన్, బెంగాలీ దినపత్రిక ఇత్తెఫాక్ సంపాదకవర్గ అధ్యక్షుడు మొయినుల్ హుస్సేన్‌లను అరెస్టు చేశారు.

ఉకిల్ తో పాటు అవామీ లీగ్‌కు చెందిన దేగం సజీద్ చౌదరి పార్టీ కార్యాలయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి మాలిక్ తలుక్‌దార్, రఫిఉద్దీన్ భుయాన్, సలావుద్దీన్ యూసుఫ్ ముజఫర్ హుస్సేన్ పట్టులు అరెస్టు చేసిన వారిలో వున్నారు.

గత సంవత్సరం ఆగస్టు 15 న జరిగిన కుట్ర అనంతరం కొందకర్ ముస్తక్ బంగ్లా అధ్యక్షుడయ్యారు. ఈ కుట్రలో అప్పటి అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రహమాన్ మరి కొందరు నాయకులను హత్యచేయడం జరిగింది.

అనంతరం నవంబరు 6 వ తేదీన జస్టిస్ ఎ. యం. సయీదు అధ్యక్షుడయ్యే వరకు మూడు నెలలపాటు కొందకర్ అధ్యక్షునిగా కొనసాగారు.

కొందకర్ మొదట చీఫ్ ముజిబుర్ సహాయకుడు. బంగ్లా విముక్తి అనంతరం 1971 నుండి ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేశారు. చీఫ్ ముజిబ్‌కు వ్యతిరేకంగా కుట్ర జరిపే నాటికి కూడా కొందకర్ ముస్తక్ ముజిబ్ ప్రభుత్వంలో విదేశ వాణిజ్యశాఖ మంత్రిగా బంగ్లాదేశ్ కృషిక్ శ్రామిక అవామీ లీగ్ ఉపాధ్యక్షునిగా వున్నారు.

అర్మేనియా రిపబ్లిక్ ప్రధాని మృతి

మాస్కో, నవంబర్ 30

అర్మేనియా రిపబ్లిక్ ప్రధానమంత్రి గ్రిగొరి అర్జుమన్యన్ గత అదివారం మృతి చెందినట్లు సోవియట్ అధికార వార్తా సంస్థ టాస్ తెలియచేసింది.

భారత్ - జి.డి.ఆర్. సదవగాహన

జి.డి.ఆర్. వాయకుని వెల్లడి

బెంగుళూరు, నవంబరు 30

భారత్-జి. డి. ఆర్. ప్రజల మధ్య మంచి సదవగాహన వుందని, "భారత ప్రజలకు తోడ్పాటుగా ఎల్లప్పుడూ మేము నిలబడతాం" అని జి. డి. ఆర్. నేషనల్ ప్రజలు, జాతీయ మండలి అధ్యక్షులు వార్నర్ కిర్చోఫ్ నేడిక్కడ అన్నారు.

కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్రాలయంలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ భారత దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, పురోగతికై తీసుకుంటున్న చర్యలు పూర్తిగా అర్థంచేసుకోవడాన్ని తమ దేశం కొనసాగిస్తుందని అన్నారు.

జి. డి. ఆర్. ప్రయోజనాలకు భారత ప్రజలు తోడ్పాటు యిస్తున్నందుకు ఆయన కృతజ్ఞతలు తెల్పారు.

"అలీన దేశాల ఉద్యమంలో భారత్ తీసుకొన్న వైఖరిని మేము హర్షిస్తున్నాం" అని కూడా ఆయనన్నారు.

కొలంబోలో జరిగిన అలీన దేశాల శిఖరాగ్ర సభ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చేసిన ప్రసంగాలను మేము పూర్తిగా ఆమోదిస్తున్నామని ఆయనన్నారు.

అంతకు ముందు కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ యస్. టి. దరేస్ స్వాగతం చెప్పారు.

లెబనాన్‌లో లిబియా సైన్యాల ఉపసంహరణ

ట్రిపోలి, నవంబర్ 30

లెబనాన్‌కు పంపిన తమ శాంతి పర్యవేక్షక దళాలనుండి తమ సైన్యాలను ఉపసంహరించుకుంటున్నట్లు లిబియా నిన్న ప్రకటించింది.

దేశ వ్యతిరేక కార్యకలాపాలను జరుపుతున్నారన్న ఆరోపణపై వలిభాన్ యితర పార్టీ నాయకులను గత సంవత్సరం సెప్టెంబర్ 9 వ తేదీన అరెస్టుచేసి ఆగస్టులో కేసు రిజిష్టర్ చేయబడిన విషయం పాఠకులకు విదితమే.

వీరిని అరెస్టుచేసిన మరునాడు విప్లవపరి 10 వ తేదీన నేషనల్ అవామీ పార్టీనిపాక్ ప్రభుత్వం నిషేధించింది.

బంగ్లా-చైనాల వాణిజ్య ఒప్పందం

ఢాకా, నవంబర్ 30

బంగ్లాదేశ్ - చైనాల మధ్య రెండు సంవత్సరాల వాణిజ్య ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి. రెండు దేశాల మధ్య ఎగుమతి, దిగుమతులను పెంచుకొనేందుకు ఉద్దేశించిన మరో వార్షిక వాణిజ్యం ఒప్పందంపై కూడా సంతకాలు జరిగాయని బంగ్లా వార్తా సంస్థ బి. యస్. యస్ తెలిపింది.

జాత్యహంకార విధానాన్ని ఖండిస్తూ యునెస్కో తీర్మానం

పారిస్, నవంబరు 30

ఆఫ్రికా పరిణత ప్రాంతంలో తాండ ఒక రకంగా, ఎలాగైనా అంటిస్తూ ఆఫ్రికా దేశాలు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని యునెస్కో సాధారణ మహాసభ నేడిక్కడ జరుగుతున్న సమావేశం హర్షధ్వనుల మధ్య ఆమోదించింది.

దక్షిణాఫ్రికా అంటువ్యాధి సంస్థలు, లేదా అధికారులు ముఖ్యంగా ప్రాంతీయంలో ఏ విధమైన సంబంధాలు ఏటువంటి పర్యటన ఏ రూపంలోనైనా వాటిని గుర్తించవద్దని తీర్మానం అన్ని ప్రభుత్వాలను విజ్ఞప్తి చేసింది.

ఆఫ్రికా దక్షిణాంధ్రాస్ట్రేలియా నిమిత్త ఉన్నతాధికారులు నేడు గన్నవరం, రాయనపాడు ప్రాంతాలను పరిశీలించారు.

ఇంజనీరింగ్ ప్రాజెక్టు చీఫ్‌ఇంజనీర్ డైరెక్టర్ శ్రీ యస్. సంతానం నేడు తమ్మిలేరు డి. ఆర్-వో శ్రీ పట్టాభిరామ్, సబ్ కలెక్టర్ శ్రీ టి. కె. దివాన్, తహశీల్దార్ శ్రీ సూర్యనారాయణమూర్తితో పాటు రెండు ప్రాంతాలను చూశారు.

శ్రీ సంతానం నేడు ముదివర్తి సెక్టర్ పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్లు తెలిపారు.

ధరల పెరుగుదలను దారితీసే వివిధ కారణాలను విపరీతంగా విదేశీమారక ద్రవ్యనిల్వల పరిస్థితి సంతృప్తికరంగా వున్నందున అవసరమైనన్నుడు అవసర పదార్థాలను దిగుమతి చేయుటకుగాను ప్రభుత్వం పెసుకొనదని ప్రకటించారు.

నూనె విస్తరణ పరిశ్రమలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిశీలించిన సమావేశం పరిశ్రమలు తమ సహకార స్వభావాన్ని కొనసాగించాలని, ఉత్పత్తి దారులను మంచి ధరలు లభించే విధానాలను చేపట్టాలని, వినియోగదారులకు సహేతుక మయిన రేట్లకు నూనెలను సరఫరాచేయాలని సమావేశం సిఫార్సుచేసింది.

సహకార నూనె పరిశ్రమల చైర్మన్ శ్రీ సూరులు హసన్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

భూమిలో నిక్షేపాలు వున్నాయని తెలియడం మాత్రమే భూగర్భ శాస్త్ర లక్ష్యంగా వుండకూడదని దానికి యితర సామాజిక శాస్త్రాలతో సమన్వయం వుండాలని ఆయన అన్నారు.

దేశ సమగ్రాభివృద్ధిని మరం కోరుకుంటున్నామని ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయాల పాత్ర భూగర్భ శాస్త్ర నిపుణులను తయారు చేయడంగా మాత్రమే వుండకూడదు వారిలక్ష్యం యింకా విస్తృతమైనదిగా వుండాలి. పరిశోధనలపై కేంద్రీకరించాలని అయన విజ్ఞప్తి చేశారు.

మహాసభకు అధ్యక్షత వహించిన భారత భూగర్భ సర్వేశాఖ మాజీ డైరెక్టర్ శ్రీ ఎ. జి. ఠంగ్రాన్ తమ ప్రసంగంలో భూగర్భ క్షేత్రంలో ఎదురౌతున్న పలు సమస్యల పరిశోధనకు ప్రత్యేకంగా ఒక పరిశోధన లయాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్‌కు బ్రిటన్ విమానాలు

పెషావర్, నవంబర్ 30

పాకిస్తాన్‌కు బోగర్ యుద్ధ విమానాలను సరఫరాచేసే అంశంపై చర్చించేందుకు బ్రిటిష్ ఎయిర్ క్రాఫ్ట్ కార్పొరేషన్ ప్రతినిధివర్గం నేడిక్కడకు చేరుకున్నది.

అమెరికాయుద్ధ విమానాలకు ప్రత్యామ్నాయంగా బ్రిటన్ యుద్ధ విమానాలను కొనుగోలుచేయాలనే అవకాశాలపై పాకిస్తాన్ ఇస్తున్నది.

పాకిస్తాన్‌కు 110-ఎ-7 తేలిక రకం బాంబర్లను అమ్మేందుకు అమెరికా రక్షణ శాఖ అంగీకరించింది. అయితే యీ అమ్మకాలను పార్లమెంట్ ఆమోదించవలసి వున్నది.

రికార్డు స్థాయిలో గోధుమపంట

లండన్, నవంబరు 30

ఈ సంవత్సరం ప్రపంచంలో గోధుమ ఉత్పత్తి రికార్డు స్థాయికి చేరుకోనున్నదని అంతర్జాతీయ గోధుమ మండలి నిన్నఇక్కడ తెలియజేసింది.

ఈ సంవత్సరం గోధుమ ఉత్పత్తి 40.95 కోట్ల మెట్రిక్ టన్నుల మేరకు జరుగగలదని పేర్కొంది.

గతంలో ప్రపంచ గోధుమ ఉత్పత్తి రికార్డు 37.1 కోట్ల టన్నులు. 1973లో ఈ రికార్డు నెలకొల్పబడింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 5.74 కోట్లమెట్రిక్ టన్నుల గోధుమపంట అధికంగా పండింపబడింది.

1976 లో అహార ధాన్యాల ఉత్పత్తి 22 కోట్ల టన్నుల మేరకు వుండగలదని సోవియట్ యూనియన్ ప్రకటించినదంలో తమ గత అంచనాలను సవరించినట్లు అంతర్జాతీయ గోధుమ మండలి తన నివేదికలో పేర్కొంది. సోవియట్‌లోని అహార ధాన్యాల ఉత్పత్తిలో 10 కోట్ల మెట్రిక్ టన్నుల మేరకు గోధుమలు వుంటాయని ఈ మండలి అంచనా.

అర్జెంటైనా కూడా తన దేశంలో ఈ సంవత్సరం 12 కోట్ల మెట్రిక్ టన్నుల మేరకు గోధుమ పంట పండిందని ప్రకటించడం కూడా తమ గత అంచనాలను సవరించుకొనేందుకు ఒకకారణమని ఈమండలి తెలిపింది.

బహుళార్థ సాధక పెట్రోల్ పంప్

తిరువనంతపురం, డిసెంబరు 30

ఇక్కడికి 30 కిలోమీటర్ల దూరంలోగల తమిళనాడులోని పరియాలే గ్రామంలో మొట్టమొదటి బహుళార్థ సాధక పెట్రోల్ పంపును భారత్‌పై నిన్న ప్రవేశపెట్టింది.

ఈ సంవత్సరంలోనే తమిళనాడులో యిటువంటి 20 పంపులను ఏర్పాటుకు ప్రవేశపెట్టనున్నదని అధికార ప్రతినిధి అన్నారు.

కంట్రోలుబట్టు, రసాయనిక ఎరువులు, వ్యవసాయాపరి వస్తువులు, పరికరాలు, కుటుంబ నియంత్రణ సాధనాలు, మందులు తదితర సామాన్య మానవునికి ఉపయోగకరమైన వస్తువులను ఈపంప్ సప్లయిచేస్తుంది. ఈ గ్రామానికి చెందిన దాదాపు 15 వేల మంది దీనివల్ల ప్రయోజనం పొందుతారు.

మోటారు సైకిళ్ళు నడిపేవారికి శిక్షణ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబర్ 30

మోటారు సైకిళ్లు, స్కూటర్లు మోపెడ్‌లు నడిపేవారు డిసెంబరు 15 వ తేదీ నుండి తప్పనిసరిగా శిక్షణ పొందవలసి వుంటుంది.

ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కృష్ణాజిల్లాలో దీనిని ఖచ్చితంగా అమలు చేయనున్నట్లు డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శ్రీ డి. వి. యస్. యస్. మూర్తి ప్రకటించారు. దీనివల్ల ఉల్లంఘించినవారికి దాదాపు రు. 100 జరిమానా విధించే అవకాశం వుందని ఆర్. టి. ఓ. శ్రీ కృష్ణమూర్తి తెలిపారు.

ధరల పెరుగుదల నిరోధానికి చర్యలు

ప్రభుత్వ నిర్ణయంపై విపిన్ ఖాసిం ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 30

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని కేంద్ర పౌర సరఫరాల, సహకార శాఖమంత్రి శ్రీ సయ్యద్ మీర్ ఖాసిం నేడు పునరుద్ఘాటించారు.

సహకార మూనివిత్తరాల పరిశ్రమ అఖిల భారత సమావేశం ముగింపు అనంతరం ఏర్పాటుకు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ సమస్యపై పాటించే వైఖరిలో లేదని, ధరల మార్పులపై ఒక కన్ను వేసి వుందని చెప్పారు. ధరల పెరుగుదలను దారితీసే కారణాలు ప్రభుత్వానికి తెలుసునని, వాటిని అదుపులో పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని శ్రీ ఖాసిం అన్నారు.

ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్లు తెలిపారు.

ధరల పెరుగుదలకు దారితీసే వివిధ కారణాలను విపరీతంగా విదేశీమారక ద్రవ్యనిల్వల పరిస్థితి సంతృప్తికరంగా వున్నందున అవసరమైనన్నుడు అవసర పదార్థాలను దిగుమతి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని ప్రకటించారు.

పాకిస్తాన్ ప్రతిపాదనకు భారత్ వ్యతిరేకత

అణ్వాస్త్రరహిత మండలం ఏర్పాటుపై

ఐ. రా. స రాజకీయ కమిటీలో తీర్మానం ఆమోదం

ఐక్యరాజ్యసమితి, నవంబరు 30

అగ్నేయాసియాలో అణ్వస్త్ర రహిత మండలాన్ని ఏర్పాటు చేయాలని పాకిస్తాన్ ప్రతిపాదనను వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి రాజకీయ కమిటీ సమావేశంలో భారతదేశం ఓటు చేసింది.

అటువంటి అణ్వస్త్ర రహిత మండలం ఏర్పాటులో భారతదేశం పాల్గొనబోదని స్పష్టీకరించడం జరిగింది.

ఆసియాలోని తగిన ప్రాంతంలో అణ్వస్త్ర రహిత మండలాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఆ ప్రాంత దేశాల నుండి రావాలనేది గత సంవత్సరం జనరల్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని భారత్ పునరుద్ఘాటించలేదు.

పాకిస్తాన్ తీర్మానానికి వ్యతిరేకంగా భూటాన్ ఓటు చేయగా బర్మా, మంగోలియా ఓటింగ్‌లో పాల్గొనలేదు. బంగ్లాదేశ్, శ్రీలంక, థైలాండు తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశాయి. మొత్తం 84 దేశాలు అనుకూలంగా ఓటుచేయగా 42 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఓటింగ్‌లో పాల్గొనని దేశాలలో సోవియట్, అమెరికా, బ్రిటన్ ఫ్రాన్స్ ఉన్నాయి.

పాకిస్తాన్ తీర్మానం ఆమోదించినంత మాత్రాన పిన్ద మూర్చేమి రాదని పరిశీలకులు తెలియజేశారు.

అణ్వస్త్ర రహిత మండలాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనఅయితే చేయడం జరిగిందిగానీ అందుకొరకు ప్రయత్నాలంయీ జరగలేదని చర్చలో పాల్గొన్న సంస్థుంగా ఓటింగ్‌లో పాల్గొనని ఫ్రాన్స్, హంగరీ, యుగోస్లావియా ప్రతినిధులు అన్నారు.

హంగరీ ప్రతినిధి మాట్లాడుతూ అగ్నేయ ఆసియా ప్రాంతం ఒక ప్రత్యేకమయిన ఖండం కాదని, ఆసియాలోని యితర ప్రాంతాలనుండి వేరుచేసి చూడరాదని చెప్పారు.

భారత ప్రతినిధి శ్రీ బ్రిజేష్ మిశ్రా మాట్లాడుతూ ఈ విషయంలో ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి జోక్యం చేసుకున్న ఉపయోగం లేకపోయిందన్నారు.

అణ్వస్త్ర రహిత మండలాన్ని ఏర్పాటు చేయడంపై ఆ ప్రాంత దేశాల మధ్య వున్న విభేదాలు తొలగి పోలేదని, అటువంటి పరిస్థితిలో ప్రధాన కార్యదర్శిని యిందులో యిరికించడం అనవసరంగా సమయాన్ని వృథా చేయడమే కాగలదని చెప్పారు.

నెలకు 45 వేల వాచీల ఉత్పత్తి

శ్రీనగర్ హెచ్. యం. టి. పథకం

శ్రీనగర్, నవంబర్ 30

ఇక్కడకు సమీపానగల జైనాపోర్‌లోని హిందుస్థాన్ మిషన్‌టూల్స్ యూనిట్‌వచ్చే నాలుగునెలల్లో రెటింపుకుపైగా వాచీలను ఉత్పత్తి చేయడానికి పథకం వేసుకుంది.

ప్రస్తుతం నెలకు 22 వేల వాచీలను ఉత్పత్తి చేస్తున్నదని వచ్చే సంవత్సరం మార్చి చివరకు 45 వేల వాచీలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్లు ఫ్యాక్టరీ ప్రతినిధి ఒకరు తెలిపారు.

రు. 9.15 కోట్లు మంజూరు

గ్రామీణ విద్యుదీకరణ సంస్థకే

న్యూఢిల్లీ, నవంబరు 30

13 రాష్ట్రాలలో 31 కొత్త ప్రాజెక్టులను గ్రామీణ విద్యుదీకరణ సంస్థ రు. 9.15 కోట్ల రుణ సహాయాన్ని మంజూరు చేసింది.

దీనితో గ్రామీణ విద్యుదీకరణ సంస్థ మంజూరుచేసిన రుణం రు. 6 91 కోట్లకు పెరిగింది.

ఇప్పుడు మంజూరు చేసిన ప్రాజెక్టుల వలన 1688 గ్రామాలకు, 68 0 వ్యవసాయ పంపు సెట్లకు, 1160 చిన్న పరిశ్రమలకు విద్యుత్ సరఫరా జరుగుతుంది.

ఈ కొత్త పథకాలలో సహా ఇంతవరకు గ్రామీణ విద్యుదీకరణ సంస్థ 21 రాష్ట్రాల్లో లక్ష గ్రామాలకు, 8 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుంది.

భూగర్భ శాస్త్ర సమగ్రాభివృద్ధి

శ్రీ సూరులు హసన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 29

భూగర్భ శాస్త్ర సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని 70 శాతానికి పైగా ప్రతినిధులు హాజరయిన క్షేత్రపరమ భారత భూగర్భ శాస్త్ర మహాసభకు కేంద్ర విద్యామంత్రి శ్రీ సూరులు హసన్ విజ్ఞప్తి చేశారు.

మూడు రోజులపాటు జరిగే సదస్సుకు శ్రీ సూరులు హసన్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

భూమిలో నిక్షేపాలు వున్నాయని తెలియడం మాత్రమే భూగర్భ శాస్త్ర లక్ష్యంగా వుండకూడదని దానికి యితర సామాజిక శాస్త్రాలతో సమన్వయం వుండాలని ఆయన అన్నారు.

దేశ సమగ్రాభివృద్ధిని మరం కోరుకుంటున్నామని ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయాల పాత్ర భూగర్భ శాస్త్ర నిపుణులను తయారు చేయడంగా మాత్రమే వుండకూడదు వారిలక్ష్యం యింకా విస్తృతమైనదిగా వుండాలి. పరిశోధనలపై కేంద్రీకరించాలని అయన విజ్ఞప్తి చేశారు.

మహాసభకు అధ్యక్షత వహించిన భారత భూగర్భ సర్వేశాఖ మాజీ డైరెక్టర్ శ్రీ ఎ. జి. ఠంగ్రాన్ తమ ప్రసంగంలో భూగర్భ క్షేత్రంలో ఎదురౌతున్న పలు సమస్యల పరిశోధనకు ప్రత్యేకంగా ఒక పరిశోధన లయాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మృతుల సంఖ్య 39 కి పెరుగుదల

తమిళనాడు పరదల్లో

మద్రాసు, నవంబరు 30

గతవారం సంభవించిన పరదలమూలంగా మద్రాసు నగరంలోను, తమిళనాడు ఉత్తర జిల్లాలలోను మృతిచెందినవారిసంఖ్య 39 కి పెరిగిందని రాష్ట్ర ప్రధాన కేంద్రానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

మద్రాసు నగరంలో మృతి చెందిన 27 మందిలో 16 మంది పరద నీటిలో మునిగిపోయి, అడుగుకు కిడ్యుద్ఘాతంవల్ల, అయిదుగురు గోడలు కూలడం చేత మృతి చెందారు.

చెంగల్పట్టు జిల్లాలో ఏనుగుడు, ఉత్తర అర్కాటు జిల్లాలో అయిదుగురూ మరణించారు.

మద్రాసులో పరద తాకిడికి గురయిన మూడు అక్షల మందిలో 40 శాతం మంది యింకా కనిపాలలో తల దాచుకుంటూనే వున్నారు.

సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న చీఫ్ కో-ఆర్డినేటర్ శ్రీ కె. ఆర్. షెహాయ్ పత్రికలవారితో మాట్లాడుతూ కనిపాలలో వున్నవారికి 3 లక్షల లహరీ పొట్లాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

భవనాలు కూలిపోవడంపై విచారణ కమిటీ

ఇటీవల సంభవించిన పరదలకు పాత్రుర్ పట్టణంలో పలు అంతస్తుల భవనం, గృహ నిర్మాణ సంస్థ, మురికివాడల నిర్మూలన సంస్థ ఈ సముదాయంలో నూరు మూడు భవనాలు ధ్వంసం కావడంపై విచారణ జరిపేందుకు తమిళనాడుప్రభుత్వం ఒక విచారణ కమిటీని నియమించింది.

రిటైర్డు చీఫ్ ఇంజనీరు శ్రీ కె. కె. నందియార్ ఈ కమిటీకి అధ్యక్షులుగా నియమించబడ్డారు.

వరదలకు అవకాశంవున్న ఆ ప్రాంతంలో ఈ భవనాలను నిర్మించడానికి దారి తీసిన కారణాలను, ఇందులోగల లోపాలను దాన్నులను నిర్ణయించడం ఈ కమిటీ విచారణలో ప్రధాన అంశాలుగా వున్నాయి.

ఈ కమిటీ నివేదిక డిసెంబరు 31 నాటికి అందచేయ్యాలని కోరడం జరిగింది.

జాతీయ సమైక్యతకు కృషి

రాష్ట్రపతి ఉద్బోధ

నాగాంగ్, నవంబర్ 30

జాతీయ సమైక్యతకు, దేశం త్వరితగతిని అభివృద్ధి చెందడానికి హింసాయుత చర్యలకు పాల్పడని ప్రజలు ఐక్యంగా కృషి చేయాలని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

వివిధ సమస్యల పరిష్కారానికి అభివృద్ధిని బంధుపరిచే విధంగా ఘర్షణలకు దిగకుండా ప్రజలు, పాలనాయంత్రాంగం ఘనం ఘనం కలిసి సామరస్యంగా పరిష్కరించుకోవాలని అన్నారు.

నాగాంగ్ జిల్లాలో రాష్ట్రపతి 5 గంటలు పర్యటన జరిగిన సందర్భంగా జరిగిన పౌర సన్మాన సభలో ఆయన నాగాంగ్ బార్ అసోసియేషన్‌లోను, జమాయత్ ఉల్-ఉలేమా 12 వ మహాసభలోను, స్పోర్టు అసోసియేషన్ సభలోను ప్రసంగించారు.

జమాయత్ ఉల్-ఉలేమా మహాసభలో ప్రసంగిస్తూ సెక్యులరిజం కొనసాగడానికి ముస్లిములు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నవంబరు 26 నుండి 28 వరకు అమలాపురంలో జరిగిన నార్లచ జాతీయ జూనియర్ కబడ్డీ ఛాంపియన్‌షిప్పులో రన్నర్స్‌షీల్డు గెల్చుకున్న ఆంధ్ర జూనియర్ బాలుర కబడ్డీ జట్టు: టార్చ్‌పట్టినవారు ఎడమనుండి, సి. హెచ్. పద్మరాజు (కెప్టెన్), ఎస్. వాగేశ్వరరావు (కోచ్), జి. ప్రభాకరరావు (మేనేజరు) యితర జట్టు సభ్యులు.

ఇంటర్నేషనల్ జట్టు కెప్టెన్‌గా వాడేకర్

లాహోర్, నవంబరు 30

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజిత్ వాడేకర్ ప్రస్తుతం పాకిస్తాన్‌లో పర్యటిస్తున్న ఇంటర్నేషనల్ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా వ్యవహరిస్తారని నేడిక్కడ ప్రకటించబడింది.

పాకిస్తాన్‌లో ఈనెల ఒకరోజు పోటీలలో మొదటి పోటీకి ఇంటర్నేషనల్ జట్టుకు వాడేకర్ నాయకత్వం వహించిన ఆస్ట్రేలియాకు చెందిన కిత్ మిల్లర్‌కు తమ వాడేకర్‌కు అప్పగించారు. తిరిగి ప్రస్తుతం రేపు సుక్కూర్‌లో ప్రారంభం కానున్న అయిదవ పోటీకి వాడేకర్ నాయకత్వంవహిస్తాడు.

మిర్‌పూర్, కరాచీలలో జరుగనున్న ఆరవ, ఏడవ పోటీలలోకూడా ఇంటర్నేషనల్ జట్టుకు వాడేకర్ నాయకత్వం వహిస్తాడు.

బ్రియల్లీ, ఫ్లెచర్ సెంచరీలు

యం. సి. సి. చే 345/2 పరుగులు

పూనె, నవంబరు 30

పశ్చిమ మండలం - యం. సి. సి. జట్ల మధ్య యిక్కడ జరుగుతున్న మూడు రోజుల క్రికెట్ పోటీలో నేడు రెండవరోజు ఆట ముగిసే సమయానికి యం. సి. సి. ఐదు రెండు వికెట్ల నష్టానికి 345 పరుగులు చేసింది.

యం. సి. సి. వైస్ - కెప్టెన్ జె. ఎన్. బ్రియల్లీ 194 పరుగులుచేసి అవుటయ్యాడు. కీపర్ ఫ్లెచర్ కూడా 118 పరుగులతో సెంచరీచేసి స్కోరింగ్ చార్టింగ్‌లో అవుటయ్యాడు. అంతకు ముందు టాస్‌లో బ్యాట్స్‌మెన్ డెన్నిస్ ఎమిస్ పర్యాటనంగులో 29 పరుగులు చేసిన అనంతరం అవుటయ్యాడు.

పశ్చిమ మండలం జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో నిన్న 257 పరుగులు చేసింది.

కృష్ణాజిల్లా అథ్లెటిక్ సెలక్షన్స్

విజయవాడ, నవంబర్ 30

డిసెంబర్ 10, 12 తేదీలలో గుంటూరులో జరుగనున్న అంతర్ జిల్లాల అథ్లెటిక్ పోటీలలో పాల్గొనే కృష్ణాజిల్లా అథ్లెటిక్ బృందాన్ని ఎన్నిక చేసేందుకు డిసెంబర్ 9 వ తేదీన విజయవాడ మున్సిపల్ స్టేడియంలో సెలక్షన్స్ జరుగుతాయి.

ఆంధ్ర యూనివర్సిటీ అథ్లెటిక్ జట్టు ఎన్నికలు

విజయవాడ, నవంబరు 30

డిసెంబరు చివరివారంలో చెన్నపట్నం హిందూ యూనివర్సిటీ వారధానిలో జరిగే అఖిలభారత అంతర్ యూనివర్సిటీ అథ్లెటిక్ పోటీలలో పాల్గొనే ఆంధ్ర యూనివర్సిటీ జట్టు ఎన్నికలను నిర్వహించేందుకు విజయవాడ అన్నమ్యాసు సెమినరీలో మున్సిపల్ స్టేడియంలో డిసెంబరు 8 వ తేదీలో జరుగుతాయి.

పాల్గొనే వారందరూ 7 వ తేదీ సాయంత్రం 5.0 గంటల మధ్య నిర్వాహకులకు ప్రిన్సిపాలును తెలియచేయాలి.

1978 లో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రజతోత్సవాలు

గుంటూరు, డిసెంబరు

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రజతోత్సవాలు 1978 లో జరుగుతాయి.

శ్రీ కె. యస్. సుబ్బయ్య నిర్వహణ అధ్యక్షతన జరిగిన అసోసియేషన్ జనరల్‌బాడీ సమావేశంలో నిర్ణయం తీసుకుంది.

తూర్పుపశ్చిమ ఉత్తమఆంధ్ర క్రికెటర్‌కు సుబ్బయ్య నిర్వహించే గోల్డ్ మెడల్ ప్రదానాన్ని పునరుద్ధరించాలని కూడా సమావేశం నిర్ణయించింది.

20 సంవత్సరాల లోపు వయస్సు గల బాలుర జట్లను కర్నూలు, తమిళనాడు, హైదరాబాదులలో దూర్చిడి చేయకోవాలని కూడా సమావేశం నిర్ణయించింది. ఉత్తమ ఆంధ్ర క్రికెటర్‌ను నిర్ణయించడానికి శ్రీ ఎస్. మస్తాన్‌రావు చైర్మన్‌గా ముగ్గురితో ఒక కమిటీనికూడా నియమించడం జరిగింది.

అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ కె. ఎస్. సుబ్బయ్య నిర్వాహక, కార్యదర్శిగా పి. ఎస్. వెంకటేశ్వరరావును, కోశాధికారిగా శ్రీ ఎస్. వి. రామిరెడ్డిని, మరో అయిదుగురు ఉపాధ్యక్షులుగా, ముగ్గురిని జాయింట్ కార్యదర్శులుగా ఎన్నుకొన్నారు.

స్పెషల్ పోలీస్ 5 వ బెటాలియన్ వార్షిక క్రీడోత్సవాలు

విజయనగరంలో ఆంధ్ర ప్రదేశ్ స్పెషల్ పోలీస్ ఏడవ వార్షిక క్రీడోత్సవాలు ఇటీవల జరిగాయి.

విశాఖ రేంజ్ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ ముఖ్య అతిథిగా వచ్చారు.

5 వ బెటాలియన్ కమాండర్ శ్రీ చంద్రయ్య స్వాగతం చెప్పారు. శ్రీమతి కె. సర్వమంగళ చంద్రయ్య విజేతలకు బహుమతులు పంపిణీచేశారు. కోడుకొండ సైనికస్కూల్ ప్రిన్సిపాల్ కమాండర్ ఎస్. ఎస్. దాదరి ప్రసంగించారు.

కానిస్టేబుల్ శ్రీ బి. నాగేశ్వరరావు మెయిన్ ఈవెంట్స్‌లో బహుమతులు పొందారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భారీ ప్రాజెక్టుల శాఖ

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయం

ఎన్. ఎస్. కెనాల్స్ డివిజన్ నెం. 2,

కురిచేడు-దర్శి తాలూకా. ప్రకాశం జిల్లా

పై ఆఫీసునుండి విడుదలయిన టెండరు నోటీసు నెం. 7/76-77 లోని పనులకు గాను టెండర్లు ఈ క్రింద తెల్పిన వివరముగా వాయిదా వేయబడినవి.

1.	టెండరు ఫారములకొరకు దరఖాస్తులు తీసుకొనుటకు చివర తేదీ	10.12.76
2.	టెండరు ఫారములు ఇచ్చువాయిదా	13.12.76 మరియు 14.12.76
3.	టెండర్లు తీసుకొనుట చివరి తేదీ	18.12.76 వతేదీ సాయంత్రం 4.0 గంటలవరకు

టెండరు నోటీసులోని మిగతా నిబంధనలలో మార్పులేదు.

తేదీ : 28-11-76 (సం) ఎస్. శేషయ్య

స్థలం : కురిచేడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.

ముచ్చటయిన అచ్చుపనులకు

స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్

కమిషనర్ వారి కార్యాలయం

దేవాదాయశాఖ, హైదరాబాద్

ఆర్. సి. నెం. సి 5/61125/76 తేదీ 20-11-76

ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ, హిందూ దేవాదాయ సంస్థల చట్టం 1966 సెక్షన్ 74 (1) మరియు

నోటీసు

విషయం : (1) ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ బంగ్లమ్మ దేవాలయం, తంబోలు (వి) దామర్లలాంకా, గుంటూరుజిల్లా. 6-9-76 వ తేదీన చేసిన ప్రతిపాదన.

(2) అసిస్టెంట్ కమిషనర్, దేవాదాయశాఖ గుంటూరు 16-9-76వ తేదీన పంపిన ఎస్. డి. బి. ఎస్. నెం. ఎ 2/14790/76

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ బంగ్లమ్మ దేవాలయం, తంబోలు గ్రామం, దామర్ల లాంకా, గుంటూరుజిల్లావారు యిందులో జతపరిచిన షెడ్యూలునందు వివరంగా పేర్కొనబడిన ఎ. 15.14 సెం. కొలతగలభూమిని విక్రయించేందుకు అనుమతికోరుతూ కలెక్టరు పెట్టుకున్నందున యిందులోఅన్న క్షేత్రపాలవారు తమసలహాలను, అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా ఈ కార్యాలయానికి 30.12.76 నాటికి లేదా అంతకు ముందు చేరునట్లు పంపుకోవచ్చునని యిందు మూలంగా తెలియజేయబడినది.

ఈ విషయంలో కమిషనర్ గారిచే నియమింపబడ్డ, హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో 5.1.77 మధ్యాహ్నం 2 గంటలకు విచారణ జరుపబడును.

అభ్యంతరాలు పంపుకున్న వారు గైరు హాజరయిన యెడల పక్షపాతంగా నిర్ణయించబడును.

షెడ్యూలు

(ఎ) ప్రతిపాదించబడిన లావాదేవీ స్వభావం : బహిరంగ వేలంలో భూమి అమ్మకం.

(బి) సరే: నంబరు, విస్తీర్ణం, వాస్తవెంబరు, హద్దులెంబరు (మునిసిపాలిటీ నరిహద్దులలో ఈ స్థిరాస్తిపున్న సందర్భాలలో) వగైరా వివరాలతో ప్రతిపాదించబడిన లావాదేవీకి సంబంధించిన ఆస్తులపై సరియైన సమాచారం.

గ్రామం	టి. నెం.	విస్తీర్ణం ఎ. సెం.	సరిహద్దులు
తంబోలు	480	9-31	తూర్పు : పోరంబోకు
	540	5-73	భూమి
		15.04	పడమర: తుమ్మబోటి పీరమయ్య, చొంపిరెడి జయరామిరెడ్డి
			దక్షిణం : డొక్క రామ్మారావు
			ఉత్తరం : హైదరాబాద్ రోడ్

(సి) ప్రతిపాదించబడిన విక్రయానికి సంబంధించిన ఆస్తులపై భూమిశిస్తు, సెస్సు క్విట్‌రెంట్, గ్రౌండ్ ప్రావర్టీటాక్స్ వగైరాలతో కలుపుకొని మదింపు చేయబడిన రెవిన్యూ : రు. 51-16.

(డి) ప్రతిపాదించబడిన విక్రయానికి సంబంధించిన ఆస్తులపై ఎలాంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు.

(ఇ) అమ్మగలిగే రాగల ఉజ్జాయింపు విమ్మత్తు : 1 యు. రు. 8,000 (కమీషనరుగారి పుత్తరపుల మేరకు)

(సం.) జి. టి. నాయుడు

పి. ఎ. (జి) టు కమిషనర్.

ప్రకటన

బారిగా సన్‌మైకా, ప్లైవుడ్స్ కావలసిన వారు తమ అడ్రసుతో తెలుపవలెను.

నవరంగ్ ఇండస్ట్రీస్, నవరంగ్ టాకీస్ పక్క, విజయవాడ-2 ఫోన్ నెం. 74919.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అటవీ శాఖ

సేల్ నోటిఫికేషన్

కాకినాడ ఫారెస్టు డివిజన్‌లోని సూరికొంత, గోకవరం, రంపచోడవరం, ఏలేశ్వరం, మరియు అశ్వారావుపేట రేంజిలలో గల వివిధ అటవీ తునికిచెట్ల బహిరంగ వేలము కాకినాడజిల్లా అటవీశాఖాధికారివారిచే గాని వారియొక్క అనుమతిపొందిన మరియొక కరిచేగాని తేది 15-12-76 ఉదయం గం 11-00 ల నుండి కాకినాడజిల్లా అటవీశాఖాధికారి కార్యాలయము ఆవరణలో బహిరంగముగా వేలము చేయబడును.

వేలము నిబంధనలయొక్క వివరము అను కాకినాడజిల్లా అటవీశాఖాధికారి కార్యాలయము నుండి స్వయముగాగాని వ్రాతపూర్వకముగాగాని పొందవచ్చును.

ఎమ్. కె. ప్రసాద్,

జిల్లా అటవీశాఖాధికారి.

DIPR /1977/76

తణుకు గ్రామపంచాయతీ

టెండరు నోటీసు

ఆర్. సి. నెం. 33/76-A2

తేది 30-11-76

పశ్చిమ గోదావరిజిల్లా తణుకుగ్రామపంచాయతీలోనూ సుమారు 1,10,000/- లు విలువగల రోడ్లు, డ్రెయినులు వగైరా పనులు చేయుటకు యీ పంచాయతీ మరియు జిల్లా పరిషత్ డివిజన్ కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు తి. 13-12-1976 వ తేదీ సాయంత్రం గం. 4-00 ల వరకు యీ పంచాయతీ స్పెషల్ ఆఫీసరుగారిచేగాని, వారి అనుమతి పొందిన మరి యొకరిచేగాని తీసుకొనబడి, ఆ దేరోజు సాయంత్రం గం. 4-30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరవబడును. అందున మొత్తము ఎటువంటి రిజర్వు డిపాజిట్టు చెల్లించి పనిచేసిన టెండర్లు జరపరాదు పలము. యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవలెను.

(సం) యస్. జగన్నాథరావు,

స్పెషల్ ఆఫీసరు

తణుకు గ్రామపంచాయతీ

కట్టుబానిస వ్యవస్థ

[1 వ పేజీ తరువాయి]

డబ్బు మిగుల్చుకోవాలి.

ఇదే కనీసం రు. 10కి తక్కువపుండదు. అ మొత్తం కట్టాలంటే రెండూ తప్పకా అప్పుకోవలసిందే. ఈ పనివల్ల ఆదాయము రు. 50-60 మధ్య వుంటుంది.

దుర్మాలు శుద్ధిచేయడం, దెప్పులు, కట్టడం వారి ఇతర జీవనోపాధి. దీనివల్ల సి 50 రూపాయల వరకూ వస్తుంది - అంటే అన్ని రకాల ఆదాయాలూ కలుపుకుంటే సంవత్సరాదాయం రు. 420 మాత్రమే - నాలుగు సభ్యులుండు కనీసం ముగ్గురూ అనుకుంటే సారీ నా తలసరి ఆదాయం రు. 77.33 లేదా రోజుకు 20 పైసలు అని ఆ నివేదిక నిర్ధారించింది.

వడ్డీవ్యాపారుల చేతిలో

వడ్డీ వ్యాపారులవద్ద తీసుకున్న ధనం సహజంగానే పూర్తిస్థలేదైనా తంబాసెంబో ఇస్తేరాన్ని కోల్పోవడానికే దారి తీస్తుంది. ఈ గ్రామానికి చెందిన 60హరిజన కుటుంబాలకు కలిసి 70-80 ఎకరాలు వుండేవి. దాన్ని వడ్డీవ్యాపారులుహరించే క్రమం 1972 కు పూర్తి అయింది. ఇక తప్పేవెముంది. పొట్ట కూటి కోసం ఋణ ఊబిలోకి జారిపోయారు. ఎవరు ఎక్కువ అప్పు ఇస్తే వారికి కట్టుబానిసలు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కోల్పోయి వారికి చేయడమే.

ఆ నివేదిక కొన్ని నిర్దిష్ట ఉదాహరణలు పేర్కొన్నది. 40 సంవత్సరాలు వయస్కుడైన యామగిరి వెంకటస్వామి అనే అతను తన పెళ్ళికి రు. 500 అప్పు తీసుకొని 1970 లో 5 సంవత్సరాల కట్టుబానిసత్వానికి అంగీకరించాడు. 1975 కి అది తీరింది. మరి చేతు తీరనోపాధి లేదు. మళ్ళీ సర్పంచ్ తండ్రిపద్ద రు.270 అప్పుతీసుకొని 2 సంవత్సరాలు వాకిట ఒప్పందంపై 1975 శివరాత్రి రోజున పనిలో చేరాడు. పొలపని పనికాక పెళ్లాం. రాత్రి 8 గంటలదాకా పని చేయాలి. నిత్యం రెండువాడ్ల సంగటి కోసం సంవత్సరం పొవువా, తన అప్పు తీరే సరికి వాకిట చేయవలసించేనని ఆ నివేదిక పేర్కొంది.

డోపిడీ రేటు

డోపిడీ రేటును ఆ నివేదిక ఇలా అంచనా వేసింది. వాలిపా వడ్డీ రేటు 20 శాతం అనుకుంటే. అతను రెండు సంవత్సరాల చివర రు. 405 చెల్లించాలి. తన యజమానికి చేయవున్న ఋణ ఒప్పందం సవారం, అతను అదనపుపుల్లేకుండా 770 రోజులు పని చేయాలి. ఈ ప్రాంతంలో కనీస వేతనం రోజుకు రు. 4.50. ఈ వేతనం ప్రకారమైతే అతను ఇదే కాలానికి రు. 3285 సంపాదించాలి. అంటే అతను రు. 2880 లు దోపిడీ చేయబడుతున్నాడు. యజమాని అదిలా రు. 270 ఇస్తే, ఆ కార్యమని శ్రమమీద రు. 2880 లాభం పొందుతున్నాడన్న మాట. వెంకటస్వామి పేరకం, అతని యజమాని లాభం లెక్క ఇదన్న మాట.

ఆ నివేదిక ఇంకా ఇలా తెలిపింది: మామూలుగా ఆచారం ఇలా వుంది. రు.1-00కు మించని ఋణానికి సంవత్సరం వారికి; ప్రతి అదనపు రు. 100 కు అదనంగా సంవత్సరం అన్న దామాషాప్రకారం నిర్ణయింపవలసివుంటుంది. వివిధ జరిగి అలసు మధ్యలో పనిమానివేస్తే, మళ్ళీ కొత్తగా మొదలెట్టి పూర్తిచేయాలి పని చేయాలి.

ఇంకా వివిధ్రమేమంటే గ్రామంలో శాంత, భద్రతల రక్షణలని పరిగణించబడేవారి దీన్ని అమలు జరుపుతున్నారని ఆ నివేదిక పేర్కొంది. ఆ గ్రామ ముఖ్యుడు ముగ్గురుకట్టుదానిసలున్నారని, ఇతనిలక్ష్యం కనీసంగా అయన దీన్ని అమలు జరుపుతున్నారని ఆ నివేదిక ఉపహరించింది.

రాష్ట్రం రాష్ట్రానికి రూపం మారినా దోపిడీ పద్ధతి మాత్రం ఒక్కటే.

న్యాయమూర్తి లంబా మృతిపై దర్యాప్తు కమిషన్ నియామకం

న్యూఢిల్లీ, నవంబరు 1

పంజాబ్, హరియానా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ డి. ఎస్. లంబా మృతికి దారి తీసిన పరిస్థితిని చిత్రణ జరుపుటకు కేంద్ర ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించింది.

ఈ కమిషనుకు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. దేశపాండే చైర్మన్‌గాను, ఆరోగ్య సర్వీసుల డైరెక్టర్ జనరల్ డా॥ పి. పి. గోయల్ సభ్యులుగాను నియమించబడ్డారు.

న్యాయమూర్తి శ్రీలంబాకు నవంబర్ 19న గాల్ బ్లాడర్ చికిత్స నిమిత్తం చండీఘర్‌లోని పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విజ్ఞాన సంస్థలో ఆపరేషన్ జరిగింది. అయితే ఆయన నవంబర్ 26 న మృతి చెందాడు.

ఆయనకు జరిగిన చికిత్స, మృతికి దారి తీసిన కారణాలు దర్యాప్తు జరపడానికై ప్రభుత్వం ఈ కమిషన్‌ను నియమించవలసి జరిగింది. పద్నాలుగు జనవరి 31 లోపల కమిషన్ నివేదికను అందజేయాల్సి వుంది.

మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 1

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ చేత అందజేసిన 30-11-76 నాటి పోటు ధరలు (క్వింటాళ్లకు సంబంధించినవి, పప్పులు మినహా)

ధాన్యం

	పచారీ	అమ్మకపు
విజయవాడ	110-67	100-00

బియ్యం

విజయవాడ	188-00	178-00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	180-00	237-00
రాజమండ్రి	—	—
గుంటూరు	175-00	250-00
	పెసలు	శనగలు
విజయవాడ	150-00	150-00
రాజమండ్రి	—	—
గుంటూరు	140-00	135-00

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	730-00
నంద్యాల	316-25	700-00

బెల్లం

	1వ రకం	2వ రకం
ఆనకాపల్లి	—	—
అడోనీ	—	—
కడప	—	—

ధనియాలు

విజయవాడ	850-00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	400-00	395-50

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	600-00	475-00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	460-00	410-00

కొబ్బరికాయలు

	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	900-00	1000-0
పాలకొల్లు	700-00	850-00

బంగారం-వెండి

బంగారం స్టాండర్డు 10 గ్రాములకు	583-00
వెండి స్పాట్ (కేజీ)	1240-00

రేడియో

శుక్రవారం - డిసెంబరు 3

శక 1898 క్రో॥ మార్గశిర్ష 12

హైదరాబాద్-ఎ

ప్రసారము I

6-00 పండేమాతరం, సుంగళధ్వని: కార్యక్రమ వివరణ 6-1 భక్తిరంజని: 6-40 సుప్రభాతాలు 6-45 పొలం పనులు, 6-55 వ్యాఖ్య, 7-15 గాంధీమార్గం: 7-30 చిత్రీమ-నివ్వలాంటి పనిమి, టులసి, అభిమానవంతులు, అదృష్టవంతులు, ప్రేమనగర్, అనురాగం, దాస్యవిముక్తం, బభ్రువాహన; 8-30 కె. ఆంధ్ర-గానం: 9-00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11-45 ఉన్నత పాఠశాలలకు: 12-05 ప్రాథమిక పాఠశాలలకు - పిల్లల నాటకం కథానిక: 12-20 హిందీ పాఠం, 12-40 కార్మికుల కార్యక్రమం. 1-00 చిత్రగీతం - కలిసిన మనసులు, మనుషులు - మనుషులు, రిక్త సంబంధం, పెళ్ళి కానుక, అత - మనసులు, జయభేరి; 1-20 పాట - సంధ్య; 1-30 తరుణి మండలి; 2-10 ఉన్నత పాఠశాలకు: 2-30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5-30 సంగీత శిక్షణ (విజయవాడనుండి) 5-45 సంగీత సుధ - ఎ. కె. సి. నట రాజన్ - క్లారినెట్; 6-05 మందారభూత - ముందుమాట - వి. సత్యనారాయణచే ఉద్గీతము: 7-45 ఈనాటి కవితలు: 8-00 మీకు కావలసిన పాటలు: 8-30 కర్ణాటక సంగీత కీర్తన, ఎమ్. వీరభద్రయ్యార్థ; 8-40 లలిత సంగీతం - అర్. పాపమంతరావుగారు 10-00 బ్రదర్ భూషణ్ లాల్‌కాబ్రా - గిటార్; 11-00 సులోచనా యజుర్వేది - గానం: 12-00 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

6-00 పండేమాతరం, సుప్రభాతం, ప్రసారం - దేశభక్తిగీతం: 6-15 భక్తి రంజని: 6-4 సూక్తులు-భావళి, 6-50 పొలం పనులు, 7-15 గాంధీమార్గం; 7-30 చైతన్యగీతం: 7-45 చిత్రలహరి; 8-30 పిల్లారి పిలల్‌రాపు - వేణువు; 9-00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11-45 ఉన్నత పాఠశాలలకు: 12-05 పిల్లారి పిలల్‌రాపు - వేణువు; 12-40 కార్మికుల కార్యక్రమం, 1-00 చిత్రగీతం: 1-20 పడమటి పందులు, 1-30 తరుణీ మండలి; 2-10 ఉన్నత పాఠశాలకు; 2-30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5-30 సంగీత శిక్షణ (సీనియర్లకు); 5-45 టి. చౌడయ్య - వయొలిన్; 6-05 కబుర్లు; 6-30 యువవాణి, 7-15 పంట సీమలు, 8-00 పల్లె సీమలలో ఆకాశవాణి; 8-15 పొన్నా - పొగడ; 8-30 వాద్య ద్వంద్వం: 9-15 స్పాట్ లైట్; 9-30 డి. కె. సుబ్రహ్మణ్యం - గానం: 10-00 బ్రదర్ భూషణ్ లాల్‌కాబ్రా - గిటార్; 11-00 సులోచనా యజుర్వేది - గానం: 12-00 ప్రసార సమాప్తి.

రు.10,000లు విలువగలబహుమతులుగెలవండి! (ఉచితఎంట్రీ)

రు. 10,000 లు విలువగల టెలివిజన్, స్కూటర్, ట్రాన్సిస్టర్స్, పొపనయిర్ దీపెలు, వాచి, కెమేరా మొదలగు బహుమతులు ఉచిత కంటెస్టుద్వారా గెలవండి. ఇది పాప్యులారిటీ కోసమే.

ప్రశ్న : ఈ వాక్యగర్భము 13 (పదమూడు) నుండి 21 (ఇరవయొకటి) వరకు అంతెలు ఉపయోగించి ఎటు రూపిగా మొత్తం 31 (నిండి ఒకటి) వచ్చునట్లు పూర్తి చేయాలి. ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించాలి.

ముగింపు తేదీ: 18-12-76. తెరచు తేదీ: 20-12-76.

సమాధానం : మీ సమాధానం సాదాకాగితంపై ఇంగ్లీషు లేక హిందీలో పంపండి. పూర్తిచిరునామా పిన్‌కోడ్‌తో వ్రాయండి. ఒకకుటుంబంనుండి ఒక ఎంట్రీమాత్రమే పంపాలి. ఒక్కొక్క పోటీదారు నిబంధనల ప్రకారం బహుమతులు పొందగలరు. ప్రమోషన్ల నిర్ణయమే చివరది. లీగల్‌గా బైండుకాదగినది. మొదటబేసిన ఎంట్రీకి రు. 100/- ఇవ్వబడుతుంది. ఉచిత పలితాలకు అడగండి.

The Advertisement Manager,
TOKYO ENTERPRISE
F-17, Laxmi Nagar, DELHI-110051

నాడే బాలాజి గ్రూప్‌లో చేరండి

త్వరపడండి! సభ్యుత్వం చాలా పరిమితం!!

మొదటినెలలో రూ.23 మరియు 21 నెలవరకు రూ.19 మరియు 23-వ నెలలో రూ.10 చెల్లించవలెను

అధిక వివరములకు దెగిరులో ఉన్న ఆంధ్రా బ్యాంకు శాఖాలో లేక గుజరాత్ సేవింగ్స శాఖా లేక ఏజంటుల విచారించండి

గెలు పొందపోయిన సభ్యులకు సేవింగ్స్ మరియు రూ.200 బోనసుతో ఇవ్వబడును

భారత దేశమందు గుజరాత్ సేవింగ్స్ శాఖలున్నది.

PAISE 50 GS



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్, అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : పి. రాఘవాచారి. ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004. R. No. 1138/57